

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 29 జులై 2025

పేజీలు 12




4లో..

## గాడి తప్పిన.. వెటర్నరీ..!

- పూర్తిస్థాయి వైస్ ఛాన్సలర్ నియామకంలో నిర్లక్ష్యం
- వెటర్నరీ వర్సిటీలో ఇన్చార్జిల ఇష్టారాజ్యం



### రోగులపై కనికరం లేని..

## మెడికల్ మాఫియా..

5లో..

తగ్గింపు పేరుతో ధగా మోసం ■ వ్యక్తిని బట్టి మారిపోయే మందుల ధరలు



### శ్రీవారి సన్నిధిలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

వివరాలు 8లో



### భారతమాల జాతీయ రహదారిలో మేఘ లీలలు!

వివరాలు 2లో



### ఎస్వీయూలో ఉద్యోగుల కొట్లాట

వివరాలు 2లో

### పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్

వివరాలు 5లో

### బాబుకు వందనం

మాట నిలబెట్టుకున్న చంద్రబాబు


ఇది మంచి ప్రభుత్వం

తల్లులు పండుగ చేసుకున్న కార్యక్రమం

వివరాలు 5లో

















- నాసిరకం నిర్మాణం
- వంతెనలా..ర్యాంపులా!

**గూడూరు, మేజర్‌న్యూస్** నిర్మాణ రంగంలో పెట్టింది పేరైనా...పలు చోట్ల వెలుగు చూస్తున్న అవకతవకలతో అదే స్థాయిలో ఆ సంస్థ మూటగట్టుకున్న చెడ్డ పేరుతో డివిజన్‌లో సాగుతున్న నిర్మాణాల్లో మేఘ లీలలు ప్రజలను మరింత ఆందోళనకు చేస్తున్నాయి. ప్రజల ఆందోళనలు.. పరిహారం చెల్లింపులు మధ్య ప్రభుత్వ ఖజానాకు సున్నం వేస్తూ కోట్లాది రూపాయల ప్రజా ధనం లూటీ చేస్తున్న మేఘ వైనమిది. నియోజకవర్గ పరిధిలోని 16వ నంబర్ జాతీయ రహదారి నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు భారతమాల జాతీయ రహదారి నిర్మాణం మేఘ సంస్థ చేపట్టింది. అయితే ఈ సంస్థ అడుగు పెట్టింది మొదలు అడ్డదారుల్లో పనులు చేయడంపైనే దృష్టి నిలిపిందన్న ఆరోపణలు ఉన్నాయి. సీనరేజ్ చెల్లిస్తున్నారని అధికారులు ఊరకుంటే గ్రామల్లో ఎటువంటి అనమతులు లేకుండా ఖనిజ (గ్రావెల్) సంపదను అడ్డగోలుగా కొల్లగొడుతూ కోట్ల రూట్లపాయలు పోగేసుకుంటూ గ్రామాల రూపు రేఖలు మార్చేస్తూ ప్రమాదం అంచుకు నెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ ప్రభుత్వం...ఈ ప్రభుత్వం అన్న తేడా లేకుండా అధికారులు ఆ సంస్థకు అడ్డగోలుగా లబ్ది చేకూర్చేందుకు ఎంత వరకైనా వెళుతున్నారంటే పరమార్థం పరమాత్మకే ఎరుక. వరద ముంపు నుంచి ప్రజలను రైతులను కాపాడే ప్రణాళికలోనూ లోప భూయిష్టమైన అంచనాలతో అధికారులపై గుత్తేదారు... గుత్తేదారుపై అధికారులు నెపం వేస్తూ కాలయాపన చేస్తూ ప్రజల్లో భయాందోళనలు రేకిత్తిస్తున్నారు. నాంచారంపేట నుంచి పాలిచర్లవారిపాళెం..చేడిమాల గ్రామాల వరకు ముంపు ప్రమాదం పొంచి ఉన్నా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు (ఎన్‌హెచ్‌ఎఐ) గుత్తేదారులు కుమ్మక్కై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 సాగు నీటి చెరువుల వరద ఈ రహదారిని ముంచెత్తే ప్రమాదం ఉండగా తాము నిర్మిస్తున్న రహదారిని ఇష్టారీతిన ఎత్తు పెంచుతున్నా వరద నీళ్లు పోయే మార్గాలు మాత్రం చిన్నవిగా నిర్మిస్తుండడంతో రైతులు, ప్రజలు ఆందోళన వీరి ముందు నిరుపయోగంగా మారుతోందని ఆవేదన చెందుతున్నారు. పాలిచర్లవారిపాళెం, చేడిమాల రైతులు ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు ఎన్ని ఇచ్చినా ఫలితం లేకుందని వాపోతున్నారు. రోజూ వేల వాహనాలు వెళ్లే 16వ నంబర్ జాతీయ రహదారి (చెన్నై-కొలకత్తా)పై ప్రతి గ్రామం వద్ద సర్వీసు రహదారులు ఏర్పాటు చేసి ఉంటే పరిమిత సంఖ్యలో వాహనాలు వెళ్లే భారతమాలకు మాత్రం ఎక్స్‌ప్రెస్ రహదారి అంటూ సర్వీస్ రహదారులు ఏర్పాటు చేయక పోవడంపై రహదారి వెళుతున్న రహదారి వెంట గ్రామాల ప్రజలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆ గ్రామల వద్ద రైతుల ట్రాకర్‌లు, స్వంత వాహనాలు కూడ వెళ్లేందుకు వీల్లేదంటూ గుత్తేదారు సంస్థ ప్రతినిధులు చెపుతున్నా అధికారులు ప్రజల సౌకర్యం పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీనికితోడు భారతమాల రహదారిపై తిప్పగుం టపాళెం, నాంచారంపేట, తిక్కవరం, అంకులపాటూరు వద్ద నిర్మిస్తున్న వంతెనలు ర్యాంపులు తలపిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న రహదారికంటే రెండు అడుగులు లోపలకు రహదారి నిర్మిస్తుండడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో ఈ వంతెనల వద్ద రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న వ్యాపారులు లారీల్లో తీసుకు వెళుతూ వంతోనల వద్ద ఇబ్బందులు పడుతున్నారు. వంతెనలు రెండు అడుగులు ఎత్తు తగ్గించడం వలన కోట్లాది రూపాయలు లబ్ది పొందే అవకాశం ఉంది. ఎన్‌హెచ్‌ఎఐ అధికారులు కూడ ఈ వంతెనల నిర్మిణంతో ప్రజలు వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు, భారీ వాహనాలు వంతెన పై అంచులు తగులుతుండడం గురించి పట్టించు కోవడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు గుత్తేదారుతో కుమ్మక్కై ప్రజలకు ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి వంతెనలు నిర్మాణం, ముంపు, పరిహారం విషయంలో చోటు చేసుకున్న నిర్లక్ష్యం, అవకతవకలపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.



## నిరుపయోగంగా నీటితొట్టెలు

**నీటి తొట్టెలను శుభ్రపరచాలని పాడిరైతుల వేడుకోలు**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** పశువులకు దాహార్తి తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో లక్షల రూపాయలు వేచించి నిర్మించిన నీటి తొట్టెలు కొన్ని నిరుపయోగంగా మరికొన్ని అడుగంటి పాచి పట్టిన నీళ్లతో దర్శనమిస్తుంది. కార్వేటినగరం మండలం కేయం.పురం పంచాయతీ గొల్ల కండిగ గ్రామంలో నీటి తోటి పాచి పట్టిన నేలతో దర్శనమిస్తుంది. ఇప్పటికైనా స్పందించి నీటి తొట్టెను శుభ్రపరిచి నిండుగా నీటిని వదిలే పరిశుభ్రమైన నీళ్లు అందించేలా చూడాలని పాడి రైతులు కోరుతున్నారు.

## అత్యాధునిక ఎల్‌పిజీ శ్మశానవాటిక నిర్మాణానికి భూమిపూజ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కుప్పం స్మశాన వాటికను అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో రూ.3 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ లు తెలిపారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఎల్ పిజీ శ్మశానవాటిక నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ పొలిటికల్ చైర్మన్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐ ఎ ఎస్ లు భూమిపూజ చేశారు. ఈ ఎల్ పి జీ శ్మశానవాటికకు రూ 3 కోట్ల అంచనా వ్యయంతో, డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో నిర్మించబడుతోందని వారు తెలిపారు. ప్రణాళిక ప్రకారం, ఇది శుభ్రమైన వాతావరణం, ఆధునిక మౌలిక వసతులతో అవసరమైన అన్ని సౌకర్యాలను కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, నాయకులు డాక్టర్ సుధీర్,సత్యేంద్ర శేఖర్, సోము శేఖర్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్,చెక్కునత్తం మణి, ఆర్ముగం, సుగుణమ్మ, తిరుమగళ్ , క్లస్టర్ రోహిత్,స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.







## స్విమ్స్ ఆధ్వర్యంలో కొటాల, ఎంపేడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం చంద్రగిరి మండలంలోని కొటాల పిహెచ్ సి, శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

**పింక్ బస్ క్యాంపులు జరిగే పిహెచ్‌సీలు**

- జులై 29న భాకరాపేట, ఎర్రావారిపాళెం
- జులై 31న యల్లమంద, నెరబైలు

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో కొటాల వైద్యాధికారులు డాక్టర్ జె.ప్రియాంక, డాక్టర్ జి.రాజ్ కుమార్, ఎంపేడు వైద్యాధికారులు డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ రాహుల్, డాక్టర్ రంజిత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, ఎంపిటిసి మధు, స్థానిక నాయకులు ఎస్.సుధ, పి.మల్లిక, ఎం.హేమశేఖర్, విష్ణు, మునిశేఖర్, ఎంపిహెచ్‌ఈవో ఈశ్వరయ్య, సిహెచ్‌ఓలు వెంకటమ్మ, చంద్రభాను, పిహెచ్‌ఎన్ చింతామణి, ఎంపిహెచ్‌ఎస్ జి.వెంకటేశ్వరరావు, సూపర్వైజర్ ఆదిలక్ష్మి, ఎంఎల్ హెచ్ పిలు, ఆశాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్వీయూలో ఉద్యోగుల కొట్లాట

**ఇద్దరి మధ్య ఆర్థిక లావేదేవాలలో తేడాలే గొడవలకు కారణం**
**గాయాల పాలైన వారిని చికిత్స కోసం రూయా తరలింపు**
**ఇరువురు ఫిర్యాదుకు పోలీసులు కేసు నమోదు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూలో ఉద్యోగుల గొడవ రణరంగాన్ని తలపించింది. వర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దురు ఉద్యోగులు సోమవారం పరిపాలనా భవనం ఎదుట ముష్టి యుద్ధాన్ని తలపించేలా ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. తీవ్ర గాయాలపాలైన ఉద్యోగులు రక్త స్రావంతో రుయాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలలోకి వెలితే ఎస్వీయూ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యం, శ్రీనివాసరావుల మధ్య గత కొంత కాలంగా ఆర్థిక లావేదేవాల విషయంలో గొడవులు జరుగుతుండేవని తోటి ఉద్యోగులు చెబుతున్నారు. ఇందులో భాగంగా సుబ్రమణ్యం అనే ఉద్యోగికి తోటి ఉద్యోగి శ్రీనివాసరావు రూ.2లక్షలు వరకు అప్పు ఉన్నాడని, గత రెండు ఏళ్లుగా చెల్లించకుండా దాటవేత దోరణితో వ్యవహరిస్తున్నాడని తెలిసింది. దీంతో పలు మార్లు సదరు ఉద్యోగి పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆర్థిక లావాదేవీలతో పాటు ప్రమోషన్ విషయంలో తనకే రావాలి.. అడ్డు తగలవద్దు... అంటూ ఇద్దరి మధ్య తరచూ వాగ్వాదం నెలకొనేదని తెలిసింది. దీంతో సోమవారం వర్సిటీ ఆవరణలో తారస పడిన ఇద్దరు మాటా మాటా పెరిగి ఉద్యోగుల మధ్య ఆర్థిక లావాదేవీల కారణంతో పాటు ప్రమోషన్కు అడ్డువస్తున్నారనే కోపంతో ఇరువురు రాళ్లతో ఒకరిపై ఒకరు దాడికి దిగారు. తోటి ఉద్యోగులు అక్కడికి చేరుకుని ఇద్దరినీ విడదీసే ప్రయత్నం చేశారు.

**చికిత్స కోసం రూయా తరలింపు...**

ఎస్వీయూ పరిపాలనా భవనం ఎదుట ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఉద్యోగులు తీవ్రగాయాలతో స్థానిక రుయాసుపత్రిలో చేరారు. శ్రీనివాసరావుకు తలపై గాయం కావడంతో వైద్యులు చికిత్స చేస్తున్నారు. అలాగే మరో ఉద్యోగి సుబ్రమణ్యంకు సైతం బలమైన లోగాయాలు తగలడంతో ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. దీంతో ఇరువురు ఎస్వీయూ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



## బాధ్యతలు చేపట్టిన సహకార సంఘం పాలవర్గం

**గూడూరు, మేజర్‌న్యూస్‌:** పట్ట ణంలోని 24వ సొసైటీ నూతన పాలకవర్గం ప్రమాణం స్వీకారం ఘనంగా నిర్వహించారు. సోమ వారం ఉదయం సహకార సం ఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు సహకార వ్యవస్థ దోహద పడుతుందన్నారు. సిఇఒ సమక్షంలో పాలక వర్గం పర్సన్ ఇన్‌చార్జ్‌గా కరుణాకర్‌రెడ్డి, సభ్యులుగా బి రవీంద్రారెడ్డి, దువ్వూరు రవీంద్రారెడ్డిలు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పులిమి శ్రీనివాసులు, చిల్లకూరు పట్టాభిరెడ్డి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, నరసింహులు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు వివిద శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉసురే ట్రైలర్ వీక్షించిన ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్‌:** తెలుగు, తమిళ భాషల్లో రూపుదిద్దుకొని ఆగస్టు 1న విడుదల కానున్న "ఉసురే" సినిమా ట్రైలర్, పాటను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వీక్షించారు. సోమవారం లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చిత్ర నిర్మాత మౌళి రాధాకృష్ణ ట్రైలర్ ను ఎమ్మెల్యేకి చూపించారు. ప్రముఖ నటి రాశి, గురజాల జగన్ మోహన్, అసురన్ ఫేమ్ టీజే అరుణాచలం, బిగ్ బాస్ ఫేమ్ జనని తదితరులు నటించిన ఈ సినిమాకు చిత్తూరుకు చెందిన నవీన్ డి గోపాల్, మౌళి రాధాకృష్ణ లు దర్శక నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. సినిమా ట్రైలర్, పాట బాగుంది.. తప్పకుండా సినిమా విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సామాజిక అవగాహన, జీవన పరిమాణాన్ని పెంచండి



**కేవిబిపురం మేజర్‌న్యూస్‌:** స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు బల హీన వర్గాల కులాలకు సంబంధించిన కుటుంబీకులకు మండల ప్రజా ప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సామాజిక అవగాహన, జీవన పరిమాణ కార్యక్రమానికి ముఖ్య అతిథి మండల ఎంపీడీవో మాలతి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని 8 గ్రామాల నుంచి బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన 25 మంది వ్యక్తులు రావడం జరిగింది. సభలో మండల ఎంపీడీవో మాలతి మాట్లాడుతూ బలహీన వర్గాల కులాలకు సంబంధించిన కుటుంబాలను ఎప్పుడూ చేయూతనిస్తూ సమస్యలను తీరుస్తూ అండగా నిలబడాలని వారికి తెలిపారు. వారిలో జీవన నైపుణ్యాలను పెంపొందించి అలాగే సామాజిక సూత్రాలను పాటించే విధంగా తయారు చేయాలని జరిగింది. మాలతి మండల ప్రజా ప్రగతి ట్రస్ట్ వారికి కాట్రపల్లి, ఓల్లూరు, కేవీబీ పురం సంబంధించిన వైసీ కుటుంబాలను దత్తత తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. కార్యక్రమంలో ప్రజా ప్రగతి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు, మండల కోఆర్డినేటర్ వేణు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నాగరాజు, సుబ్రహ్మణ్యం ఈశ్వరయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ప్రాశస్త్యాన్ని భక్త లోకానికి చాటిన గోదాదేవి

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్‌:** కయుగంలోని శ్రీమన్నారాయణని ప్రాసత్యాన్ని అవునత్యాన్ని భక్త లోకానికి తెలపడం కోసం అవతరించిన వ్యక్తి గోదా దేవి అని పంచ సహస్రావధాన డాక్టర్ మేడసాని మో హన్ అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యయన శాఖ, శ్రీకృష్ణ దేవరాయ సత్సంగ్ సంయుక్త ఆధ్వర్యంలో గోదాదేవి అవతారోత్సవ సందర్భంగా గోదాంకితావధానము



సావేరి సెమినార్ సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆచార్య ఉపకులపతి వి.ఉమ హాజరై పంచ సహస్రావధాన డాక్టర్ మేడసాని మోహన్ జగమెరిగిన అవధాని అంటూ బాష పట్ల ఆయనకున్న మక్కువను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఆచార్య కొలకలూరి మధు జ్యోతి సభను ఉద్దేశించి మాట్లాడారు. గోదాదేవి అవతారోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయంలో గోదాంకితావధానం నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. ఈ గోదాంకితావధానం విశ్వవిద్యాలయ ఆవరణలో జరగడం ఆనందదాయకమని, ఈ అవకాశాన్ని కల్పించిన ఆచార్య సి.గోవిందరాజులుకి ధన్యవాదాలు తెలియజేశారు. గౌరవ అతిథి ఆచార్య నిర్మల తమ్మా రెడ్డి మాట్లాడుతూ మేడసాని మోహన్ కి తనకు ఉన్న గురు శిష్యుల బంధాన్ని తెలుపుతూ సభా సదస్యులని ఆనంద పరవశ్శు చేశారు. ముఖ్యఅతిథి ఇమ్మని దీపా వెంకట్ మాట్లాడుతూ ఇంతటి అత్యున్నతమైన కార్యక్రమానికి తనను ఆహ్వానించడం సుకృతమని తమ నాన్నగారైన వెంకయ్య నాయుడు కి తెలుగు భాష పై గల మక్కువను గుర్తు చేస్తూ డాక్టర్ మేడసాని మోహన్ కృషిని ప్రశంసించారు. అనంతరం అపూర్వ సహస్రావధాన సార్వభౌములు డాక్టర్ మేడసాని మోహన్ గోదాంకితావధానాన్ని గ్విజయంగా పూర్తి చేశారు. ఈ అవధాన కార్యక్రమంలో పృచ్ఛక విధూషీమణులుగా నిషిద్ధాక్షరి, ఆచార్య సి. లలితా రాణి, నృస్తాక్షరి, డాక్టర్ యువశ్రీ, దత్తపతి డాక్టర్ వై సుభాషిణి, సమస్య డాక్టర్ సి.లత, వర్ణన డాక్టర్ సి.స్వరాజ్యలక్ష్మి, అప్రస్తుత ప్రసంగము డాక్టర్ జయమ్మ, పురాణ పఠనము డాక్టర్ జి సుహాసిని, ఆశువు డాక్టర్ బి కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు, వివిధ శాఖల ఆచార్యులు, ఎస్వీబీసీ సిబ్బం, డాక్టర్ జి లక్ష్మీ ప్రియ, తెలుగు న్యాయశాఖ విద్యార్థులు పరిశోధక విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

### -ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు

**వాకాడు, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 15 నుంచి 8 వేల బస్సులతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ఏపియస్ ఆర్టీసీ ఎండీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. సోమవారం ఆయన పలువురు ఉన్నతధికారులతో కలసి వాకాడు డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా డిపో ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 11 వేల ఆర్టీసీ బస్సులు ఉన్నాయన్నారు. అందులో సుమారు 8 వేల బస్సులు ఉచిత ప్రయాణానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. మహిళ ఉచిత బస్సు ప్రయాణంలో ఏ రకం బస్సులు ఉపయోగించాలో ప్రభుత్వ నుంచి ఇంకా తమకు స్పష్టమైన ఆదేశాలు రాలేదన్నారు. తమకున్న సమాచారం మేరకు వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఉన్న "బస్సు సర్వీసుల అనుగుణంగా 74 శాతం బస్సులతో ఉచిత బస్సు ప్రయాణం నిర్వహించే అవకాశం ఉందన్నారు. అందులో పల్లె తెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్ ప్రెస్, బస్సులను ఉచిత ప్రయాణంలో ఉపయోగించడం జరుగుతుందన్నారు. కాలం చెల్లిన బస్సులను తొలగించి వాటి స్థానంలో దాదాపు వెయ్యి కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉందన్నారు. అవసరమైన గ్రామీణ ప్రాంతాలకు కొత్తగా బస్సులు వేయడం జరుగుతుందన్నారు. స్వచ్చాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మరో నెల రోజుల్లో అన్ని ఆర్టీసీ డిపోలు, బస్టాండులో పరిశుభ్రమైన వాతావరణంతోపాటు టాయిలెట్స్, త్రాగునీరు కొత్త చైర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం డిపో అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశమై సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. డిపో ఆవరణంలో సెమెంటు ఫ్లాట్ ఫామ్ ఏర్పాటు చేసేందుకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ చంద్రశేఖర్, ఈడీఇ చెంగారెడ్డి, ఈడీఓ అప్పలరాజు పలువురు ఉన్నతాధికారులతోపాటు డిపో మేనేజర్ పెంచలయ్య, రాఘురామయ్య, సిబ్బంది ఉన్నారు.





## బాలికలను దండించడం అమానుషం

### - ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



**కోట, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం వ్యాయామ ఉపాధ్యాయుడు బాలికలను దండించిన సంఘటన మానుషం అని గూడూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త యంఎల్‌సి మేరీగ మురళి తెలిపారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను వైసిపి నాయకులతో కలిసి సందర్శించారు.వైసీపీ కార్యకర్తలు, నాయకులతో పాఠశాలలోకి వెళ్లుతుండగా పోలీసులు అడ్డుకొన్నారు. మేరీ గమరలి పాఠశాల గేటు వెలుపల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తో సంఘటన పూర్వపరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ బాలికల పై దాడి అమానుషం అన్నారు. ఈ సంఘటన సభ్య సమాజం తల దించుకొనేలా చేసిందన్నారు. ఈ సంఘటన పై ఎక్సుర్ట్ కమిటీ వేసి, విచారణ జరిపి తప్పని తెలిస్తే పిడిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటన ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఆడబిడ్డలకు అండగా నిలబడుతామన్నారు. బాలికల్లో మనోధైర్యం నింపాలన్నారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి బాలికల స్థితిగతులను వార్డెన్ ఉషారాణి ని అడిగి తెలుసుకున్నారు. మేరీగ వెంట వైయస్సార్సీపి మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకుడు యరటిపల్లి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, సాయి ప్రసాద్ రెడ్డి, శివకోటా రెడ్డి, షనీల్ రెడ్డి, జి.కోటి,సుధా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు భారతి, పి. సురేంద్ర, వైసీపీ యువజన సంఘం నాయకులు ఉన్నారు.

## విద్యుదాఘాతంతో వృద్ధుడు మృతి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్ :** అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కపిల్ తీర్థం సమీపంలో ఉన్న ఒక ప్రైవేటు కారు వాషింగ్ భవనంలో 60 సంవత్సరాల వృద్ధుడు కృష్ణయ్య విద్యుత్ షాక్ గురై మృతి చెందారు. మృతుడి కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. విజయపురం మండలం మిట్ట కండ్రిగ కు చెందిన కృష్ణయ్య అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈయన చలపతి కార్ వాష్ షాప్ యజమానిగా తెలుస్తోంది. మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు.



## పాఠశాలకు క్రీడా పరికరాలు పంపిణీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని పాలిచెర్లవారి పాలెం ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలు అందచేశారు. గూడూరు, అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు పాలిచెర్ల వారిపాలెం పాఠశాలకు క్రీడా పరికరాలను వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మస్తాన్ చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులు మాధవయ్య అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాలిచెర్ల వారి పాలెం ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులుగా పనిచే యుచున్న మాధవయ్య పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా పరికరాలు కావాలని ఎమ్మెల్యేని కోరడంతో స్పందిం చిన శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్పోర్ట్స్ కిట్ మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే విద్యార్థినీ విద్యార్థుల అవసరాలు గుర్తించి వారికి ఆటలాడుకునే దాని కొరకు ఇప్పటివరకు 15 ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ కిట్స్ ఇచ్చారని తెలిపారు. పాలిచర్లవారిపాలెం జడ్పీ హైస్కూల్ స్పోర్ట్స్ కిట్ ఇచ్చినందుకు మాధవయ్యతోపాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ మస్తాన్, జి మాధవయ్య, పి రమేష్(పిడి, దివిపాలెం) పాల్గొన్నారు.


## బహిరంగ వేలము ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 397/202/ఎ1

2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన గుత్తలు వసూలు చేసుకును హక్కునకు తేది:01-08-2025 నుండి తేది:31-03-2026 వరకు(8 నెలలు) బహిరంగ వేలము వేయుటకు కౌన్సిలు తీర్మానము సంఖ్య 154, తేది:23-07-2025న ఆమోదించబడినందున, శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయము నందు తేది: 31-07-2025న ఉదయం 11.00గంటలకు కమీషనర్ వారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ బహిరంగ వేలము నిర్వహించబడును. వేలము నందు పాల్గొనువారు తిరుపతి జిల్లా రాజపత్రము నెం.77/2024, తేది:05/02/2024 నందలి వేలము షరతులకు బద్ధులై వేలము నందు పాల్గొనవలెను.

| వ. నెం. | గుత్త వివరములు | వేలము డిపాజిట్ (రూ.) | సాల్వెన్సీ ధ్రువపత్రము విలువ (రూ.) |
|---|---|---|---|
| 1. | మినీ కూరగాయల మార్కెట్టు (ఇ-సేవా ప్రాంగణము వద్ద) | 1,00,000 | 25,00,000 |

వేలము పాటలో పాల్గొనువారు పై తెలిపిన వేలము డిపాజిట్ మొత్తముతో పాటు పురపాలక సంఘ పరిధిలోని ఇల్లు లేదా ఖాళీ స్థలములకు మునిసిపల్ కమీషనర్ గానీ, తహశీల్దార్, శ్రీకాళహస్తి వారిచే గానీ జారీ చేయబడు సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఎన్‌కంబరెన్స్‌తో పాటలో పాల్గొనవలెను వేలము పాటలో పాల్గొనదలచిన వారు మిగతా వివరముల కొరకు కార్యాలయములో A1 గుమాస్తా / రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ / రెవెన్యూ అధికారి వారిని సంప్రదించగలరు.

కమీషనరు/-
శ్రీకాళహస్తి పురపాలక సంఘము

# గాడి తప్పిన వెటర్నరీ..!

**స్తంభించిన పరిశోధన వ్యవస్థ**
**గ్రూపు రాజకీయాలతో చెలగాటమాడుతున్న అధికారులు**
**విద్యార్హతలు లేకపోయినా ఉన్నత స్థానాలలో విధులు వెలగబెడుతున్న మహనీయులు**
**ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు దిగుతున్న వైనం**
**రాష్ట్ర మంత్రికి ఫిర్యాదుల వెలువ**
**త్వరలో వర్సిటీ ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రైతును రాజుగా చేయాలని ఉన్నత లక్ష్యంతో పాడి పరిశ్రమ అభివృద్ధికి ఓ విద్యాసంస్థ అవసరమని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీని శ్రీవారి పాదాల చెంత నెలకొల్పారు. ప్రస్తుతం వెటర్నరీ వర్సిటీ పరిస్థితి దారుణంగా తయారయింది. పూర్తిస్థాయి అధికారులు లేక ఇన్చార్జి పాలకులతో వర్సిటీని తూర్పు మంత్రంగా నడిపిస్తున్నారు. వెటర్నరీలో ప్రతి విభాగంలో ఇన్చార్జిల పాలన రాజ్యమేలుతోంది. దీంతో పాలకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వర్సిటీని గ్రూపు రాజకీయాలకు కేంద్రంగా తయారు చేశారు. గత ఏడాదిగా వర్సిటీలో పాలన గాడి తప్పి అస్తవ్యస్తంగా తయారైంది.

**స్తంభించిన పరిశోధనా వ్యవస్థ...** ఏడాదిగా వర్సిటీలో పరిశోధన వ్యవస్థ పూర్తిస్థాయిలో స్తంభించింది. రాష్ట్రంలోనే ఏకైక పశు వైద్య విశ్వవిద్యాలయంగా పేరుగాంచిన వెటర్నరీ వర్సిటీలో నూతన పరిశోధనలు ఊసే లేదు. వ్యాధి నిర్ధారణ, సరికొత్త బ్రీడును రూపొందించడంలో వర్సిటీ ఒకప్పుడు దేశంలోనే అగ్రగ్రామి పరిశోధనా సంస్థగా పేరుగాంచింది. అలాంటిది ఏడాదిగా పరిశోధనల వైపు కన్నెత్తి కూడా చూడకుండా అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ వర్సిటీ పేరు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నారు. పలు అంశాలపై పేరుందిన సంస్థలతో ఎంఓయులు కుదుర్చుకున్న ఆ దిశగా ఒక్క అడుగు కూడా పడకపోవడం విచారకరం. పరిశోధనలు స్తంభించి పోవడం తో ఎంఓయూ కుదుర్చుకున్న పలు సంస్థలు వెనక్కి పోవడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అర్హత లేని వ్యక్తుల పాలనలో వర్సిటీ

ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో విద్యార్హతలు లేని వ్యక్తులు గెజిటెడ్ స్థాయిలో పనిచేయడం బాధాకరం. ఈ విషయంలో గతంలో పత్రికలో వార్తలు వచ్చిన అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. ప్రధానంగా డైరీ టెక్నాలజీ కళాశాలలో సూపర్డెంట్ స్థాయిలో పనిచేస్తున్న వ్యక్తి అర్హతలపై పలుమార్లు విమర్శలు వచ్చిన అధికారులు ఆయనకు మద్దతుగా నిలవడంలో ఆంతర్యమేమిటో అర్థంకావడం లేదు. వర్సిటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న అధికారిపరిస్థితి దారుణంగా ఉంది. పైరవీలతో గ్రూపు రాజకీయాలతో ఆ పదవి చేపట్టిన అధికారి వైస్ ఛాన్సలర్ సైతం తాను చెప్పేటట్టు వినేవిధంగా సర్కిళ్లు ఏర్పాటు చేసుకున్నారు. వర్సిటీలో జరిగే అవినీతి అక్రమాలలో వీరి ప్రధాన పాత్ర ఉన్నట్లు సైతం పత్రికలు కోడై కోశాయి. ఎలాంటి మహనీయులు వర్సిటీలో పదుల సంఖ్యలో ఉన్నట్టు ఉద్యోగులు అధ్యాపకులు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**త్వరలో వర్సిటీ ప్రక్షాళన...** ఎస్వీ వెటర్నటి వర్సిటీ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది, వర్సిటీలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తన అను చర్యలతో సమాచారాన్ని స్వీకరిస్తున్నారు. డైరీ టెక్నాలజీ కళాశాలలో ఇటీవల దళిత అధ్యాపకునికి జరిగిన ఘటనపై పలు దళిత సంఘాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ విషయంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. వర్సిటీలో పాలన గాడి తప్పిందని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రక్షాళన వైపు అడుగులు వేస్తున్నట్టు సమాచారం. డైరీ టెక్నాలజీ కళాశాలలో, వెటర్నరీ వర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఫేక్ డాక్యుమెంట్స్‌తో అర్హత పొంది ఉన్నత స్థాయిలో విధుల నిర్వహిస్తున్న ఉద్యోగులపై సైతం రాష్ట్రస్థాయిలో మంత్రి ఆరా తీసినట్టు సమాచారం.

## నగర పాలక స్టాండింగ్ కమిటీ సమావేశం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం సోమవారం సాయంత్రం నగర మేయర్ ఎస్.అముద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్.రాజేష్ కుమార్ రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు కె.నిర్మల, ఆర్.శశికుమార్, ఎస్.సుష్మా, కె.అశోక్ పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో అజెండా అంశాలు, టేబుల్ అజెండా అంశాలపై చర్చించారు. నగర పాలక సంస్థ పరిధిలోని పలు వార్డుల్లో బీటీ రోడ్లు, కాలువలు, నిర్దేశించిన ప్రాంతంలో మరుగుదొడ్ల నిర్మాణానికి, ప్రహరీల నిర్మాణానికి పిలిచిన టెండర్లకు ఎల్ఓసి జారీ చేయుటకు, నిధులు వ్యయం చేయుటకు ఆమోదించారు. వెంగళరావు కాలనీలో నీటిప్రవాహానికి సంబంధించి శాశ్వత పరిష్కారంలో భాగంగా మేజర్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి ఆమోదించారు. నగరపాలక పరిధిలో వీధికుక్కల నియంత్రణలో భాగంగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు, ఏఆర్వీ టీకాలు వేయుటకు అవసరమైన యంత్ర సామాగ్రి, మందులు కొనుగోలుకు ఆమోదం తెలిపారు. ఇటీవల కాలంలో మరణించిన పొరుగు సేవల ఉద్యోగులకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా చెల్లించడానికి కమిటీ ఆమోదించింది. మరికొన్ని అజెండా, టేబుల్ అజెండా అంశాలపైన చర్చించి ఆమోదించారు. సమావేశంలో సహాయ కమిషనర్ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా.లోకేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జనవాణిలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి,మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో సోమవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అర్జీలు స్వీకరించారు. జనవాణిలో తమ సమస్యల్ని తెలుపుకునేందుకు వివిధ జిల్లాల నుంచి ప్రజలు వచ్చారు. అధికారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఫోన్ చేసి తక్షణం పరిష్కారమయ్యే సమస్యలనుపరిష్కరించారు. రెవెన్యూ, ఆర్థిక సాయం, మోసాలకు సంబంధించిన వాటిని ఆయా శాఖల అధికారులకు ఫిర్యాదులను కార్యాలయ సిబ్బంది పంపనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవాల్మీకి, బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శివపార్వతి, లీగల్‌సెల్ ప్రతినిధి శివ, జనసేన నాయకులు రాజారెడ్డి, బాబ్జీ, పూలచందు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో సంతపేట బజారు వీధిలో ఆర్యవైశ్య సంఘం నిర్మించే భవనానికి సోమవారం ఉదయం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ చేశారు. పునాది నిర్మాణానికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు సునీల్ కుమార్ చౌదరి, స్థానిక నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బాబుకు 'వందనం'

**మాట నిలబెట్టుకున్న చంద్రబాబు**
**ఇది మంచి ప్రభుత్వం**
**తల్లులు పండుగ చేసుకున్న కార్యక్రమం**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తల్లికివందనం రాష్ట్రవ్యాప్తంగా తల్లులు పండుగ చేసుకున్న కార్యక్రమం. ఏ నోట విన్నా తల్లికి వందనం నాకు పడింది అన్న సంబరమే. ఏ నోట విన్నా ఇది చంద్రబాబు పాలన, మంచి ప్రభుత్వం. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్‌లో తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా, బడికి వెళ్తుంటే తల్లికి వందనం ఇస్తామని వాగ్దానం. ఆమేరకు తల్లుల ఖాతాలో ఒక్కొక్కరికి రూ.15000 జమ. అంతా సవ్యంగా జరిగిపోయింది. వైసీపీ పాలనలో మాత్రం ఎందరు చదువుకున్న బిడ్డలు ఉన్న ఒక తల్లికి ఒక బిడ్డకే అన్న ఆంక్షతో మూడేళ్లు ఇచ్చారు. కానీ చంద్రబాబు నాయుడు అలా కాకుండా ఎందరుఉన్నా సరే అన్నారు. అలాగే తల్లికి వందనం డబ్బులు తల్లుల ఖాతాలోకి జమ చేయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో తల్లికివందనం కూడా ఒకటి. ఇంట్లో ఎంతమంది బడికి వెళ్తున్నా వారందరికీ తల్లికి వందనం ఇస్తామన్న సీఎం చంద్రబాబు నాయుడు అన్నంత పనిచేశారు. తల్లుల ఖాతాలోకి డబ్బులు పడ్డాయి. జిల్లాలో రెండు లక్షల 60వేల 641 మంది విద్యార్థులు, ఒకలక్ష 30వేల 382 మంది తల్లులను అర్హులుగా గుర్తించారు. వీరిలో ఒక లక్ష 56, 336 మంది ప్రభుత్వ, ఒక లక్ష 4 వేల 350 మంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు లబ్ధి చేకూరింది. ఒక్కొక్క విద్యార్థికి రూ.15వేలు జమ చేశారు. దీంతో తల్లికి వందనం రాష్ట్ర వ్యాప్తంగా తల్లులు పండుగచేసుకున్న కార్యక్రమమైంది. ఏ నోట విన్నా తల్లికి వందనం నాకు పడిందన్నమాట వినపడ్డాయి. తల్లులు సంబరపడ్డారు కూడా. ఈ పథకం కింద జిల్లాకు రూ.338.83 కోట్లు ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో అమ్మఒడి పథకంలో లబ్ధి పొందిన తల్లులు 1.52లక్షలు మంది, వారికి అందిన సాయం రూ.97కోట్లు. కాగా సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ప్రస్తుతం తల్లికి వందనం లబ్ధిదారుల సంఖ్య 2.60 లక్షలు. వీరికి అందిన సాయం రూ.336 కోట్లు. అంటే ఈ ప్రభుత్వంలో అదనంగా 1.8 లక్షల మందికి లబ్ది. అంతేకాకుండా అదనంగా రూ.139కోట్లు సాయం అందింది. జీడీ.నెల్లూరు నియోజకవర్గంలో వెదురుకుప్పం, కార్వేటినగరం, పాలసముద్రం, శ్రీరంగరాజపురం, గంగాధర నెల్లూరు, పెనుమూరు మండలాలున్నాయి. ఈ ఆరు మండలాల్లో 23వేల 260 మంది లబ్ధిదారులు, వీరికి రూ 34.89 కోట్ల సాయం అందింది.

**తల్లికి వందనం సంబరమే–అమరావతి, నేతాజీ...** వైసీపీ ప్రభుత్వంలో ఒక బిడ్డకే డబ్బులు ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు అలా కాకుండా ఇంట్లో ఎంత మంది పిల్లలు బడికి వెళ్తుంటే అంతమందికి డబ్బులు తమ అకౌంట్లకు జమ చేశారు. ఇది ఒక మహెూత్తరమైన కార్యక్రమం. సీఎంకు ధన్యవాదాలు.

**ప్రభుత్వానికి రుణపడి ఉంటాం –సుజాత**

మాకు ఇద్దరు పిల్లలు, ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మహిళలందరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.





# రోగులపై కనికరం లేని మెడికల్ మాఫియా

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న.. మెడికల్ షాపులు**

**వినియోగదారులు జేబులకు చిల్లులు**

**ఓ వైపు రోగంతో.. మరోవైపు మందుల ధరలతో తప్పని తిప్పలు**

**తనిఖీలు నిర్వహించని సంబంధిత శాఖల అధికారులు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** పవిత్రమైన తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పాదాల చెంత తిరుపతి నగరంలో రోజురోజుకి మెడికల్ మాఫియా కోరలు చాస్తుంది, రాయలసీమ ప్రాంతానికి వెన్నుముక లాంటి తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌లో అనేక మంది రోగులు తమకు వచ్చిన జబ్బులను బాగుచేసుకోవాలని పది కాలాలపాటు బ్రతకాలని వెంకటేశ్వరస్వామి అనుగ్రహం వాళ్ల మీద ఉండి పరిపూర్ణమైన ఆరోగ్యంతో తిరిగి వారి ఇండ్లకు వెళ్లాలని ఎన్నో ఆశలతో తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌కి వస్తున్నారు దాంతోపాటు తిరుపతిలోని మరొక ప్రభుత్వం వైద్యశాలైన రుయా హాస్పిటల్‌కి నిరుపేదలైన రోగులు ఉచిత వైద్యం కోసం రుయా హాస్పిటల్‌కి రోజుకి వందల సంఖ్యలో వస్తుంటారు. దీని ఆసరాగా తీసుకొని తిరుపతిలో కొన్ని మెడికల్ షాపులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. కాలం మారుతోంది. రోగాలు పెరుగుతున్నాయి గత 40 ఏళ్ల క్రితం తిరుపతి జిల్లా మొత్తం మీద వేళ్ల మీద లెక్కపెట్టగలిగే సంఖ్యలోనే మెడికల్ షాపులు ఉండేవి. అయితే కాలక్రమంలో రోగాలు సంఖ్య ఎక్కువయ్యాయి. అందువల్ల మెడికల్ షాపుల సంఖ్య ఎక్కువైందంటే పొరపాటే. ఆయా దుకాణాల్లో ఇబ్బడిముబ్బడిగా వస్తున్న లాభాలతో పలువురు ఆ రంగం వైపు దృష్టి సారిస్తున్నారు. డబ్బే పరమావధిగా రోగాలతో బాధపడుతున్న ప్రజలను మందుల ధరలతో వీరు మరింత ఎక్కువగా నాశనం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. డిస్కౌంట్ల పేరుతో వినియోగదారులను దోపిడీచేస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఒక్క పేరుతో ఉండే మందు ఒక్కో మెడికల్ షాపులో ఒక్కో ధరకు లభ్యం అవుతోంది. ఒకే మందు వివిధ షాపుల్లో వివిధ ధరలతో ఎలా ఉంటుందని ప్రజల ప్రశ్న..? తనిఖీలు నిర్వహించాల్సిన సంబంధిత శాఖల అధికారులు మాఫియాగా మారిన ఈ మందుల దుకాణాల నుంచి భారీగా ప్రయోజనాలు పొందుతూ ప్రజల ప్రయోజనాలను తుంగలో తొక్కుతూ మౌన వ్రతం పాటిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తిరుపతి జిల్లాలోని ఒగ్రామం నుంచి ఓ పేద వ్యవసాయ కూలీ అనారోగ్యంతో బాధప డుతూ తిరుపతి నగరంలోని ఓ ప్రముఖవైద్యుడు వద్దకు చికిత్సకు వెళ్లాడు. ఆయన అన్ని పరీక్షించి మందుల చీటీ రాసి ఇచ్చాడు. దగ్గరలో ఉన్న ఓ మందుల షాపులో సదరు రోగి మందులు తీసుకోగా రూ.2 వేలు బిల్లు కావడంతో అంత మొత్తం చెల్లించి మందులు తీసుకుని ఇంటికి వెళ్లిపోయాడు. నెల రోజుల కోర్సు పూర్తయిన అనంతరం మరలా అవే మందులు వాడాలని మళ్లీ వైద్యుడు సూచించడంతో తమ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఆ మందుల చీటీ ఇచ్చి కొంచెం ఈ మందులు తెచ్చి ఇవ్వమంటూ కోరాడు. సరే నంటూ ఆ చీటీతో తిరుపతి నగరంలోని వేరే మందుల షాపులో సదరు మందులు కొనుక్కున్న ఆ వ్యక్తికి రూ.2 వేల బిల్లు 20 శాతం తగ్గిస్తున్నాం సార్ రూ.1600 కట్టండంటూ సదరు మెడికల్ షాపు వారు సమాధానం ఇవ్వడంతో ఆ మొత్తం చెల్లించి ఆ మందులు తెచ్చి రోగి చేతిలో పెట్టిన సదరు వ్యక్తి రూ.1600 మాత్రమే అయింది దని చెప్పడంతో తాను మోసపోయానని రోగి ఆవేదన వ్యక్తం చేశాడు. ఇది ఒకచిన్న సంఘటనకు ఉదాహరణ మాత్రమే. ఒక చిన్న మొత్తానికి సంబంధించి మాత్రమే ఇటువంటి దగా తిరుపతి జిల్లాలోని కొన్ని మెడికల్ షాపులు మినహాయించి మిగతా అన్నింటిలోనూ జరుగుతూనే ఉంది. రకరకాల బ్రాండ్ల పేర్లతో వినియోగదారులను కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ దుకాణాలు మోసం చేస్తూనే ఉన్నాయి.



**మందు ఒకటే..ఒక్కో దుకాణంలో ధరలో వ్యత్యాసం**

తిరుపతి జిల్లాలోని తిరుపతి నగరం ఒకటే కాదు, శ్రీకాళహస్తి, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, రేణిగుంట తదితర పట్టణాల్లో అయితేనేమీ జోరుగా మెడికల్ మాఫియా దందా సాగిస్తోన్నారు వీటన్నింటికీ కేంద్రంగా తిరుపతి నగరమే ఉంటోంది. జిల్లాలో వేల సంఖ్యలో ఔషధ దుకాణాలు ఉన్నాయి. ఇవి వినియోగదారులను తగ్గింపు ధరల పేరుతో మోసం చేస్తున్నాయి. ఉదాహరణకు గ్యాస్ట్రిక్ ట్రబులు వాడే ఓమేజ్ క్యాప్సూల్స్ వివిధ కంపెనీలు తయారు చేస్తున్నాయి. అయితే ఒక కంపెనీకే చెందిన ఈ క్యాప్సూల్స్ ఒక్కో ఔషధ దుకాణంలో ఒక్కో ధర ఉంటోంది. కొన్ని షాపుల్లో 10మాత్రలు రూ.40లకు ఇస్తుండగా మరికొన్నింటిలో 20శాతం తగ్గింపుతో రూ.32కు, మరికొన్నింటిలో 10శాతం తగ్గింపుతో రూ.36కు లభిస్తోంది. అతి తక్కువ ధర ఉన్న ఓమెజ్ మందు సంగతి ఉదాహరణకు మాత్రమే. నేడు వివిధ రోగాలకు వివిధ వైద్యులు సూచిస్తున్న మందుల ధరలు వేలల్లో ఉంటున్నాయి. ఉదాహరణకు ఒక మందుల చీటీ మొత్తం నెలకు 20శాతంతగ్గించే దుకాణంలో రూ.6,400 లకు, 10శాతం తగ్గించే దుకాణంలో రూ.7200లకు, అసలు తగ్గింపు లేకుండా వ్యవహరించే దుకాణాల్లో రూ.8 వేలు వినియోగ దారులు చెల్లించాల్సి వస్తోంది. ఈ ధరల్లో వ్యత్యాసాన్ని పరిశీలిస్తే ప్రజలను పలు మందుల షాపులు ఎలా దోచుకుంటున్నాయో అర్థమవుతుంది.

**లాభం లేకుండా వ్యాపారం చేస్తారా?...** తిరుపతి నగరంలోని పలు మందుల షాపుల్లో నిబంధ నలకు విరుద్ధంగా 20 శాతం తగ్గింపు, 15 శాతం తగ్గింపు, 10 శాతం తగ్గింపు అంటూ బోర్డులు బహిరంగంగా ప్రదర్శిస్తున్నారు. 20 శాతం తగ్గించినా నష్టానికైతే యజమాని మందులను అమ్ముకోడు. 20 శాతం తగ్గింపుతోనే లాభాలు వస్తుంటే ఇక 10 శాతం తగ్గింపుకు, అసలు తగ్గించని వారికి ఎంత లాభాలు ఉంటాయో అర్థమవుతోంది. కంపెనీలు కూడా మాత్రల షీట్లపై ఎక్కువ ధరలు ముద్రిస్తుండడం.. షాపు యజమానికి చేసే ఇన్వాయిస్ వేరే ఉంటుండడం దోపిడీకి ప్రధాన కారణంగా ఉంది. మందుల షాపులను తనిఖీ చేయాల్సిన సంబంధిత అధికారులు వారి వద్ద నుంచి నెలనెలా మామూళ్లుపొందుతూ తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కోదుకాణంలో ఒక్కో ధరగమ నిస్తున్న వినియోగదారులకు దుకాణాల వారు లాభం లేకుండా నష్టాలకు అమ్ముకుంటారా అన్న ప్రశ్న వస్తోంది. ముఖ్యంగా ఇటువంటి సంఘటనల్లో మోసపోతున్న వారు గ్రామీణ ప్రాంతాల వారే అధికంగా ఉంటుండడం విశేషం. ఓ వైపు రోగాలతో బాధపడుతూ మరో వైపు మందుల మాఫియా కారణంగా పెరిగిపోయిన ధరలతో వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మెడికల్ షాపులు తగ్గింపు శాతాల జిమ్మిక్కులు వారికి అర్థం కావడం లేదు. ఆర్థికంగా సంబంధిత అధికారులు మందుల మాఫియాతో కుమ్మ క్కుకావడం వినియోగదారుల పాలిట శాపంగా మారుతోంది. ఇన్ని ప్రభుత్వ విభాగాలు ఉన్నాయి కదా.. ఒక్కరైనా సక్రమంగా తనిఖీలు నిర్వహించి సరైన ధరలకు మందులు విక్రయించే ప్రయత్నం చేయరా..? అంటూ రోగులు ప్రశ్నిస్తున్నారు. మామూళ్ల మత్తులో చెవులు మూసుకుపోయిన అధికారులకు ఈ రోగుల ఆర్తనాదాలు వినపడుతాయా అంటే అనుమానమే..

## పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు మానవతా దృక్పథంతో వ్యవహరించండి : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారవేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్యఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, తాగునీటి సౌకర్యం, సూదుర ప్రాంతాల నుండి వచ్చు వారికి టీ, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, డీఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్‌మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

## బడుగులకు సముచిత న్యాయం చంద్రబాబుకే సాధ్యం

**బీద రవిచంద్రకు ఏపీ వెనుకబడిన తరగతుల శాసనసభ చైర్మన్‌గా ఎంపిక చేయడంపై హర్షం**

**టీడీపీ రాష్ట్ర నాయకులు షణ్ముగం**

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** బీసీలకు అన్ని రంగాలలో సముచిత న్యాయం చేయగలిగిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అందుకు ఉదాహరణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు ఆయన చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ పేర్కొన్నారు. సోమవారం శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాసనసభ చైర్మన్గా నియమించడం పట్ల షణ్ముగం యావత్ బడుగు బలహీన వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బడుగుల పక్షాన ఉంటూ బడుగులకు బీద రవిచంద్ర చేస్తున్న కృషికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనకు శాసనసభలో సముచిత న్యాయం కల్పించారని తెలిపారు. శాసనసభలో బీసీల పక్షాన నిలబడి బీసీ సంక్షేమానికి బీదరవిచంద్ర కృషి చేయగలరని ఆశిస్తున్నానన్నారు. గత ప్రభుత్వం బీసీలను ఎందులోనూ ఎదగనీయకుండా అడ్డుకుందని అయితే తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగులను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా భావించి వారికి అన్ని రంగాలలో కల్పిస్తున్న సముచిత న్యాయం బీసీలందరూ హర్షిస్తున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో బీసీలు ఆర్థికంగా ఎదుట గలరని ఇది సత్యమని షణ్ముగం పేర్కొన్నారు.



## పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ఉద్యాన శాఖ డిడి మధుసూదన్, అగ్రికల్చర్, ఉద్యానవన, సెరికల్చర్, మండల స్థాయి అధికారులతో మామిడి పంటను వివిధ ఫ్యాక్టరీలకి తరలించిన రైతులు జాబితా సమగ్ర సర్వేపై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నివేదికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన మామిడికి రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.4.00 సబ్సిడీ మొత్తం రూ.150 కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. తోతాపురి మామిడి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని తెలిపారు. జూన్ నెల వరకు సేకరించిన మామిడికి సంబంధించి సబ్సిడీ జూలై నెలలో, అలాగే జూలై నెలలో సేకరిస్తున్న మామిడికి సంబంధించి సబ్సిడీ ఆగస్టు నెలలో రైతులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీ లోపు అన్ని రికార్డులు నమోదు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు,రైతుల బ్యాంకుల ఖాతాలకు సంబంధించి బ్యాంక్ వివరాలు, ఐఎఫ్ఎస్‌సి కోడ్, ఈ క్రాప్ పంటలను పరిశీలించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందజేస్తుందని తెలిపారు. అటువంటి నివేదికలు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియ జాగ్రత్తగా అంశాలను దృష్టిలో పెట్టుకొని, రైతుకు ఈక్రాపింగ్ జరి



గిందా లేదా పరిశీలించాలి, ఆధార్ కార్డు అనుసంధానం అయ్యిందా లేదా పరిశీలించాలి, వేపగుంట, కార్వేటి నగరం నింద్ర, పులిచెర్ల, మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్షించారు, పూతలపట్టు, పుంగనూరు, నియోజకవర్గాలకు సంబంధించిన మామిడి పంటను ఫ్యాక్టరీలకు తరలించిన రైతులు జాబితా సమగ్ర వివరాలను పొందుపరచాలని తెలిపారు,వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్ అధికారులు ఈ సర్వే ప్రక్రియలు పాల్గొనాలని ఆదేశించారు. 2.25లక్షల మెట్రిక్ టన్నులతో కూడిన 28370 రైతుల డేటా మండలస్థాయి బృందాలకు పంపిణీ చేయబడిందని, ఆర్ఎస్కె స్థాయిలో రైతుల వివరాలను ఆర్ఎస్కె ఇన్‌చార్జులు వీఆర్వోలు కలిసి పరిశీలించాలని, పరిశీలన అనంతరం మండల వారీగా రైతుల జాబితాను తయారు చేసి, ఎంఏఓ, హెచ్ఓ, తహసీల్దార్ సంతకాలతో ధృవీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులను నిర్మూలించొచ్చు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** దోమ కాటుకు గురికావద్దని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య తెలియజేశారు. సోమవారం మ[్రి]మంద గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో సోమవారం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య మాట్లాడుతూ డెంగ్యూ మాసోత్సవాలల్లో భాగంగా అవగాహన కార్యక్ర మంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జాతీయ డెంగ్యూ మాసోత్సవాలల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమ,పుట్టుక, పెరుగుదల దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి శుక్రవారం. డ్రై డే "పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మంజుల, పంచాయతీ కార్యదర్శి మురగయ్య, ఎం.ఎల్ .హెచ్. పి. లు బి,లహరి, ఏ రమ, ఏ.ఎన్.ఎం.లు బి ,ఉషారాణి, ఆనంద్ కుమారి, లలిత, ఆశా కార్యకర్తలు శుభ రత్న, శ్యామల, ఆదిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి

**- విజయం విద్యా సంస్థల అధినేత తేజో మూర్తి**





**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానము, హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సౌజన్యంతో అభినయ ఆర్ట్స్ వారు జాతీయస్థాయి పద్య నాటకములు, సాంఘిక నాటికలు, శాస్త్రీయ జానపద బృంద నృత్య పోటీలు తిరుపతిలో నిర్వహించారు. ఈ పోటీలు జులై 20 నుండి 27వ తేదీ వరకు జరిగాయి. ఇందులో భాగంగా జులై 26, 2025 శనివారం జరిగిన పోటీల్లో విజయం సీబీఎస్ఈ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పీసీఎం చదువుతున్నటువంటి ఎ.జయశ్రీ, ఆర్ తులసి, ఎ. యోషిని ప్రియ, సీబీఎస్ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం. ద్రితి నృత్య పోటీల్లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజయం విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎం. తేజోమూర్తి మాట్లాడుతూ మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని, ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని ప్రోత్సహించారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శైలజమూర్తి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. అఖిలరమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బహుమతులు సాధించినటువంటి విద్యార్థులను అభినందించారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి టౌన్ టీచర్స్ కాలనీ వద్ద వాణి(45) రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనింది. అక్కడే ఉన్న కొంతమంది ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తిరుపతికి తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. అంబులెన్స్ లో తిరుపతికి వెళుతున్న సమయంలో మార్గమధ్యలో ఆమె మరణించింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పలువురు చెబుతున్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు ఉన్నట్లు సమాచారం. మృతదేహాన్ని సేవ పంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి మృతురాలి బంధువులు భారీగా చేరుకున్నారు.మృతురాలి భర్త ఆర్టీసీలో పనిచేస్తున్నారు. ఆమెకు ఐదో తరగతి చదువుతున్న కుమారుడు కూడా ఉన్నాడు. ఆసుపత్రి ప్రాంగణం బంధువుల రోధనలతో నిండింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు కోరారు. పట్టణంలో చాలామంది మైనర్లు అతివేగంతో వాహనాలు నడుపుతున్నారు వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వారు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో కొటాలలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం చంద్రగిరి మండలంలోని కొటాల పిహెచ్ సి లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో కొటాల వైద్యాధికారులు డాక్టర్ జె.ప్రియాంక, డాక్టర్ జి.రాజ్ కుమార్, ఎంపేడు వైద్యాధికారులు డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ రాహుల్, డాక్టర్ రంజిత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, ఎంపిటిసి మధు, స్థానిక నాయకులు ఎస్.సుధ, పి.మల్లిక, ఎం.హేమశేఖర్, విష్ణు, మునిశేఖర్, ఎంపిహెచ్ఈవో ఈశ్వరయ్య, సిహెచ్ఓలు వెంకటమ్మ, చంద్రభాను, పిహెచ్ఎన్ చింతామణి, ఎంపిహెచ్ఎస్ జి.వెంకటేశ్వరరావు, సూపర్వైజర్ ఆదిలక్ష్మి, ఎంఎల్ హెచ్ పిలు, ఆశాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### బెంగళూరు చిన్న స్వామి స్టేడియంతో

# ఏం మాత్రం తగ్గకుండా ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం

**- వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టులకు బహుమతులు ప్రదానం : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** బెంగళూరు చిన్న స్వామి స్టేడియంతో ఏం మాత్రం తగ్గకుండా ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుప్పం పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్వివిల్ వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజులుగా జరుగుతున్న ఈ టోర్నమెంట్ లో బెంగళూరు జెఆర్సి జట్టు మొదటి బహుమతిని యాభై వేల ఒక్కరూ కొత్తపేట యువ నాయకుడు రాహుల్ కుమార్ అందజేశారు. రెండో బహుమతి 30వేల రూ గౌతమ్ చెన్నై జట్టు కు కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అప్పు ముఖేష్ అందజేశారు. మూడోవ బహుమతి 15 వేల రూ డేంజర్ బాయ్ బిర్రదనపల్లి సర్పంచ్ జె.కె సంతోష్ అందజేశారు.నాలుగో బహుమతి 10 వేల రూ గెలుపు పొందిన అంబేద్కర్ లెవల్ కు చంద్ర మెకానిక్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడాకారులను ఉత్తేజపరచడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని దాదాపు 22 కోట్ల రూపాయలతో బెంగళూరు చిన్న స్వామి స్టేడియంతో ఏం మాత్రం తగ్గకుండా ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞత తెలపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి.గోపీనాథ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్,ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్,మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, మాజీ సర్పంచ్ విజీ ప్రతాప్,రాష్ట్ర తెలుగు యావత కార్యనిర్వహణ కార్యదర్శి, చెక్కనతం మణి, జెకె సంతోష్ ,కొత్తపేట ఇంచార్జ్ అప్పు (ముకేష్), మాజీ ఎంపిటిసిలు వేణుగోపాల్, ఆర్ఆర్ రవి, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మునేప్ప, ఎక్స్ తిరుపతి గంగమ్మ గుడి డైరెక్టర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి కళ్యాణ కట్ట నాయీ బ్రాహ్మణుల ఉద్యోగులకు అవగాహన

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల ప్రధాన కళ్యాణకట్ట మొదలుకొని మినీ కళ్యాణ కట్టల వరకు పనిచేసు



_న్న క్షురకులకి ప్రస్తుతం తిరుమలకి నిత్యం భక్తుల తాకిడి ఉన్న కారణంగా వచ్చేటువంటి భక్తులతో ఎలా మాట్లాడాలి ఎలా నడుచుకోవాలి భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మలుచుకునే విధంగా పలు సూచనలు ఇచ్చారు. పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులు మరియు కె కె టి సభ్యుల అందరికీ సంఘం తరపున పనిచేస్తున్న సభ్యులందరిచే ప్రమాణం చేయించడం జరిగినది. కళ్యాణ కట్ట యొక్క సంక్షేమం కొరకు నాయి బ్రాహ్మణుల ఉన్నతి కొరకు ఈ యొక్క కార్యక్రమాన్ని గౌరవ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య (చిన్ని) ,అధ్యక్షులు PM మురుగన్, ప్రధాన కార్యదర్శులు మునెంద్ర, యువరాజ్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మునికుమారు, బాలకృష్ణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైల్వే హెడ్ కానిస్టేబుల్ మృతి

**తిరుపతి క్రైమ్, మెజర్‌న్యూస్:** తిరుపతి రైల్వే జిఆర్‌పిలో విధులు



నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎరుకల రెడ్డి (హెచ్‌సి 1421) గుండెపోటుకు గురై సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. రైల్వే పోలీసుల కథనం మేరకు.. ఎరుకుల రెడ్డి రోజు వారి విధుల్లో భాగంగా ఆదివారం రాత్రి తిరుపతి రైల్వేస్టేషన్లోని ప్లాట్ఫారాలపై విధులు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజాము మూడు గంటల ప్రాంతంలో ప్లాట్ ఫామ్ మీద విధులు నిర్వహిస్తుండగా ఒకసారిగా గుండెపోటుకు గురయ్యారు. అక్కడే కుప్పకూలి హఠాన్ మరణం చెందారు. వెంటనే అక్కడున్న ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించడంతో తోటి సిబ్బంది అక్కడకు చేరుకొని ఆసుపత్రికి తరలించే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్ వి మెడికల్ కళాశాలకు తరలించారు. మృతుడు ఎరుకల రెడ్డి కుమారుడు ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈయన తిరుపతి పద్మావతి పురం లోని శ్రీపాద సాయి రెసిడెన్సీలో నివాసము ఉంటున్నారు.

## రాసానికి తెలుగు యువత సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ గ్రంథాలయ పరిషత్ సభ్యులుగా నియమితులైన డాక్టర్ రాసాని వెంకటరామయ్యను తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్వీయూలో ఘనంగా సన్మానించారు. వెంకట్రామయ్య నియామకంపై రాగల ఆనంద్ గౌడ్, పత్తిపాటి వివేక్, డాక్టర్ వినోద్ కుమార్ రెడ్డి అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షుడు బి వెంకటేష్ నాయుడు, గంగాధరం, రమేష్ చంద్ర పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలలో హ్యాండీక్రాఫ్స్ స్టాల్స్కు అనుమతివ్వాలి

**- టూరిజం మంత్రిని కలిసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** తిరుమల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని కలంకారి శాలువతో సత్కరించి శ్రీవారి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని శ్రీశైలం శ్రీకాళహస్తితో పాటు ఇతర ఆలయాలలో, టూరిజం రిసార్ట్స్ లలో హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్స్ పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రిని కోరామన్నారు. అరకు విశాఖపట్నం గండికోట శ్రీశైలం లలో ఉన్న టూరిజం రిసార్ట్స్ లలో లేపాక్షి కౌంటర్లను ఉచితంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అందుకు పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ సుముకుత వ్యక్తం చేసినట్లు పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు.

## రేపటి నుంచి ఎస్వీయూ ఉద్యోగులకు క్రీడాపోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూ వ్యవస్థాపక దినోత్సవంలో భాగంగా నాన్టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉద్యోగులకు నిర్వహించే క్రీడా పోటీలు ఈనెల 30 వతేదీ నుంచి వచ్చేనెల 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. పలు క్రీడలలో పాల్గొనే ఉద్యోగులు రూ.10లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.



## సంక్షేమ హాస్టల్లో బాట ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులు పాటు తలపెట్టిన సంక్షేమ హాస్టల్లో బాట కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. సోమవారం %ఎ% నియోజకవర్గ వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ తొలి రోజు చెన్నారెడ్డి కాలనీలోని ఎస్సీ బాలుర హాస్టల్లో సందర్శించారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదేని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు ముని, హేమంత్, మహేష్, కిషోర్, పవన్, బోస్ ప్రణదీప్ పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే చెంబేడుకి మినీ రిజర్వాయర్

**- పలు పంచాయతిలలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కూటమి పాలనలోనే మండలంలోని చెంబేడు గ్రామంలో ఉన్న చెరువుకు మినీ రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తామని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ చెంబేడు గ్రామానికి చెందిన రైతంగానికి గట్టి హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీయన్ పేట గ్రామ పంచాయతీ నందు భాను ఆధ్వర్యంలో,చెంబేడు గ్రామ పంచాయతీ నందు నాయకులు మల్లి రెడ్డి ఆధ్వర్యంలో, అర్లపాడు గ్రామ పంచాయతీ నందు పాలచురు సుబ్బు రామయ్య ఆధ్వర్యంలో పునబాక గ్రామ పంచాయతీ నందు తాళ్ల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయ్ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడారు.గ్రామ అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు, బెనిఫిషియరీల పరిస్థితులు పై అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలు గమనించి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, జనసేన మండల అధ్యక్షులు విజయ్ మల్లాం, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందు ,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు,ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కందమూడి శివ కుమార్,వేలూరు హరి నాయుడు, నాయకులు వెంకట కృష్ణా రెడ్డి, నర్రావుల లోకేష్ నాయుడు,మదన్ మోహన్ నాయుడు,వేలూరు రమణయ్య,యాగని బెన్నీ,పునబాక పోలయ్య,అరూరు సుబ్రహ్మణ్యం,పాలచురు నరేంద్ర యాదవ్,ముసిలి పేటి బాలాజీ, రమణయ్య, మునీంద్ర, నాగార్జున, పాలచురు గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో కేదార్నాథ్ మఠాధిపతి సదానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు సోమవారం కేదార్నాథ్ మఠాధిపతి సదానందగిరి స్వామి 109 సంవత్సరాలు శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి ప్రముఖ పారిశ్రామికవేత్త పూర్ణచంద్రరావు. శ్రీకాళహస్తి కె చందర్ రాజులు వారికి శివయ్య దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## లేపాక్షి ఎంపోరియంను తనిఖీ చేసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** తిరుమలలో ఉన్న లేపాక్షి ఎంపోరియంను సోమవారం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఎంపోరియం లో జరుగుతున్న వ్యాపార లావాదేవీలు, వివిధ రకాల ప్రతిమలు, శాలువలు విక్రయాలు, వాటిని దిగుమతి చేసుకుంటున్న వివరాలు, ఎక్కడి ఎక్కడి నుంచి స్టాక్ తెప్పిస్తున్నారు అన్న వివరాలను ఉద్యోగులను అడిగి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలుసుకున్నారు. అలాగే అక్కడ పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా చొరవ చూపుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో తిరుమలలో ఉన్న లేపాక్షి ఎంపోరియంను మరింత అభివృద్ధి చేసి భక్తులకు మరింతగా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.



## ప్రభుత్వ భూమి ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటా



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని పొన్నగల్లు గ్రామంలో 163 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి సిడి కండ్రిగ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ భూమిని ఆక్రమించుకున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు మేరకు తాసిల్దారు నాగరాజు ఆ స్థలానికి వెళ్లి సర్వే నిర్వహించగా ప్రభుత్వ భూమిగా గుర్తించడంతో బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో అప్పుల బాధలు తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్న నికి ప్రయత్నించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే సుబేదార్ వీధికి చెందిన షబీర్ కుమారుడు సమీర్ అహ్మద్(45) అప్పుల వాళ్లు ఇంటికొచ్చి పదేపదే అడుగుతుండటంతో మనస్థాపానికి గురై సోమవారం 19 రాన్ టాక్ టాబ్లెట్ మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ సంస్థ వారు యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలోని 18సం నుండి 27సం మధ్య వయసు కలిగి ఇంటర్, డిగ్రీ, ఉన్నత చదువులు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఎమ్మెస్ ఆఫీస్, వర్డ్, ట్యాలీ, ఐటీ రంగంలో వెబ్ డెవలపర్, టెలికాం రంగంలో బ్రాడ్ బ్యాండ్ టెక్నీషియన్ కోర్సులో 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందే వారికి ఉచితంగా హాస్టల్ సదుపాయం, భోజనం, యూనిఫాం శిక్షణకు కావలసిన మెటీరియల్ ఇస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్వ్యూలకు అవసరమైన శిక్షణా అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌తో పాటు మెట్రో నగరాలైన హైదరాబాద్, బెంగళూరులో ప్రైయివేట్ సెక్టార్‌లో అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

# టిటిడి పాఠశాలల్లో ఘనంగా ప్రారంభమైన సద్గమయ శిక్షణ తరగతులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సద్గమయ శిక్షణ కార్యక్రమం తిరుపతి, తిరుమలలోని టిటిడికి చెందిన 7 పాఠశాలల్లో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో 1. తిరుపతిలోని ఎస్.జీ.ఎస్. హైస్కూల్, 2. ఎస్వీ ఓరియంటల్ హైస్కూల్, 3. ఎస్వీ హైస్కూల్, 4. ఎస్.కె.ఆర్.ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ , 5. ఎస్పీ బాలికల పాఠశాల, 6. తాటితోపులోని ఎస్.కె.ఎస్. హైస్కూల్, 7. తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ లలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఎంపిక చేయబడ్డ అద్యాపకులచే శిక్షణ ఇస్తున్నారు. సద్గమయ కార్యక్రమంలో విద్యార్థులకు భక్తి భావం, భగవద్గీత పరిచయం, మానవీయ కోణం, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, క్విజ్, సింహావలోకనం, విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, వాస్తవ ప్రపంచాన్ని అధ్యయనం చేయడం, వ్యక్తిగత పురోగతి, సమాజంలో భాగస్వామ్యం, నైపుణ్యాలు, మన సంస్కృతి – సాంప్రదాయాలు తదితర అంశాలపై విశ్లేషనాత్మకంగా శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 31వ తేదీ చివరి రోజు శిక్షణ అనంతరం విద్యార్థులకు సంబంధిత అంశాలపై పుస్తక ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుపతి ఎస్.జి.ఎస్. హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో డిపిపి కార్యదర్శిశ్రీరామ్ రఘునాథ్, డిఈవో వెంకట సునీల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిండ్రలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



**నగరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం నిండ్ర మండలం ఒరూరు పేట గ్రామంలో టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు తో కలిసి పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గోశాల సంరక్షణకు విరాళం అందించిన దాత



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గోశాల సంరక్షణ పథకానికి చౌడేపల్లి కి చెందిన పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ రూ 10,116 లు అం దించారు. కొండపైన ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు ఆయన నగదును ఇచ్చారు. అనం తరం వారి కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## వైభవంగా పుష్ప యాగం



**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** చుట్టుగుంట రామాపురం మహాభారతం ఉత్సవాలలో ముగింపు సందర్భంగా సోమవారం వైభవో పేతంగా పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. దంపతులు ఉభయ దారులుగా చలం, ప్రమీల, శివశంకర్ రెడ్డి వివిధ రకాల పుష్పాలను బెంగుళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించారు. ఆలయ పూజారి మురగయ్య ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి పుష్పాలను ఆలయానికి తీసుకొచ్చి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం..

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్లగుంట లో నివాసం ఉంటున్న 22 సంవత్సరాల శివ సాహిత్య కనపడటం లేదని తల్లి లక్ష్మీదేవి ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈస్ట్ పోలీసుల కథనం మేరకు ఆదివారం శివ సాహిత్య ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఎంత సేపటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు రాత్రంతా వెతికారు. అయినా ప్రయోజనం చేకూరకపోవడంతో ఈస్ట్ పోలీసులకు తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ హేమాద్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిజిఆర్ఎస్ సమస్యలు సత్వరమే పరిష్కరించండి

**- నగర పాలక సంస్థ కమిషనర్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు అందించిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి.. సమస్యలను పరిష్కరించాడానికి చర్యలు తీసుకున్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పరిపాలనలో సీఈ వరం ప్రాంతం అభివృద్ధి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు మేరకు చియ్యవరం పంచాయతీలో తొలి అడుగు పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమం జరిగింది. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంనికి తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు రావెళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో,మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు కాసారం రాఘవులు, బూత్ ఇంచార్జ్ వేమలయ్య, రామయ్య, కిష్టయ్యకి. రామయ్య, వేమలయ్య, వెంకటేశులు, మాధవయ్య, వెంకట్రామానాయుడు, యూనిట్ ఇంచార్జెస్ మునిరాజ్. లెక్కల మురళి నాయుడు, చింతబట్ల భాస్కర్ నాయుడు, మోహన్ నాయుడు, తాతయ్య, భయ్యా రెడ్డి, రాజేంద్ర, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, సుశేఖర్ నాయుడు,కనపర్తి శంకర్ నాయుడు, వెంకటసుబ్బయ్య, రాంచంద్రనాయుడు, కనపర్తి చలపతి,ఎస్సీ నాయకులు సింగమల భాస్కరయ్య, గున్నయ్య, ఈడూరు పెంచలయ్య, చెంచయ్య, చంద్ర, వెంకటసుబ్బయ్య కల్లిపూడి సుబ్రహ్మణ్యం ఎక్స్ సర్పంచ్ మునిరత్నం, మహిళా నాయకులు సరోజనమ్మ, రమాదేవి, చంద్రకళ, మాధవి, రత్న, సుప్రియ, నీరజ, అమ్ములమ్మ, గజలక్ష్మి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలు సమయంలో శాసన సభ్యులు ఇచ్చిన హామీలను లా నేర వేరు పున్నాయా లేదా ఇంటింటికి తిరిగి సమాచారం తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది, టిడిపి గ్రామ కమిటీ మెంబర్లు లీడర్లు తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 45 వినతులు

కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 45 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 21 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. నగరపాలక సంస్థ రోడ్లలో వాహనాల పార్కింగ్ అరికట్టాలని, గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద వ్యర్థాలు తొలగించాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు కోరారు. సమస్యలను దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించేందుకు సి.పి.ఎం. నాయకులు కమిషనర్ ను అభినందించారు. భవానీ నగర్ లోని మురుగడు సందు ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారు పరిశీలించాలని, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్ద గుంత పూడ్చాలని, చెట్ల కొమ్మలు



నరికిన వెంటనే తోలగించాలని, భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో అరికట్టాలని, మసీదు వీధిలోని చెత్త కుప్పలు తొలగించాలని, లీలా మహల్ నుండి కరకంబాడి మార్గంలో వీధి దీపాలు వెలిగించాలని, గంగమ్మ గుడి మార్గంలో కాలువలు ఏర్పాటు చేయాలని, గిరిపురం.నందు వేసిన బోర్ కు మోటార్ బిగించాలని, బైరాగిపట్టెడ లో సెట్ బ్యాక్ లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, వెంకట రెడ్డి కాలనిలో పగిలిన పైప్ లిన మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలం లోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



## తిరుమలలో శ్రీ ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో సోమవారం శ్రీ ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర జరిగింది. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు పురుశైవారితోటకు వేంచేపు చేశారు. అక్కడ నివేదనల అనంతరం స్వామి, అమ్మవార్లు బయల్దేరి పొగడ చెట్టు వద్దకు రాగానే హారతి ఇచ్చారు. శేషహారతి, పుష్ప మాల, శఠారి పొగడ చెట్టునకు సమర్పించారు. శఠారికి అభిషేకం అనంతరం తిరిగి తిరుచ్చిపై ఉంచారు. అక్కడ నుంచి స్వామి, అమ్మవార్లు తిరిగి ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేష్కార్ రామ కృష్ణ, పారు పత్తేదార్ హిమంత గిరి, అధికారులు పాల్గొన్నారు.

## ప్రయాణం ప్రయాసే..



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ జిల్లా విద్యా శిక్షణ సంస్థకు వెళ్లే రోడ్డు కంకర తేలి అధ్వానంగా మారింది. పంచాయతీ నుంచి కిలోమీటర్ దూరం ఉన్న డైట్ కు నిత్యం వందల సంఖ్యలో ఛాత్రోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వచ్చి వెళ్తున్నారు. ఈ మార్గంలో 15 సంవత్సరాలు క్రితం థర్డ్ రోడ్డు నిర్మాణం చేపట్టారు అప్పటినుంచి ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు పూర్తిగా పాడైంది జిల్లా తలమానికమైన జిల్లా విద్యాశిక్షణ సమస్య రోడ్డు పట్టించుకునేవారు లేకపోవడంతో ఛాత్రోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డుపాగు చేయడానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## శ్రీవారి సేవలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న వెంకయ్య నాయుడుకి ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ విశిష్టత, ప్రాముఖ్యత గురించి వివరించారు. ధ్వజస్తంభానికి నమస్కరించి ఆలయ ప్రవేశం చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీ వారి శేష వస్త్రంతో సత్కరించారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవభక్తితో పాటు సమాజ భక్తి తో ఉండడం కూడా అవసరమని చెప్పారు. ప్రపంచంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం హిందువుల స్ఫూర్తి కేంద్రమని తెలిపారు. వెంకటేశ్వర స్వామికి వచ్చే కానుకలు పూర్తిగా ధార్మిక ,భక్తుల సౌకర్యాలు మాత్రమే ఉపయోగించాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వాల జోక్యం చేసుకోకుండా ఉండడమే మంచిదని సూచనలు చేశారు. హిందువుల సంప్రదాయాల ప్రకారం ప్రతి ఊరిలో గుడి ఉండాలని ప్రముఖ దేవాలయాలు ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని చెప్పట్టాలని తెలిపారు. గుడి బడి లేని ఊరు ఉండకూడదన్నా ఆయన బడి కట్టించడం ప్రభుత్వ కర్తవ్యం, గుడి కట్టించడం భక్తులు మరియు ప్రముఖ దేవస్థానాల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని అన్నారు. సామాన్య భక్తులకు సౌకర్యార్థం సంవత్సరానికి ఒక సారి మాత్రమే స్వామి వారి దర్శనానికి విచ్చేయవలసిందిగా ప్రముఖులను కోరుకుంటున్నానని చెప్పారు. ఇది నా సలహా మాత్రమేనని ప్రజా ప్రతినిధులు దేవస్థానానికి వచ్చినప్పుడు మరింత బాధ్యతతో మరింత హుందాగా వ్యవహరించాలని నేను భావిస్తున్నట్లు తెలియజేశారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఆధునిక వ్యవసాయం ప్రభుత్వ లక్ష్యం

**గూడూరు, మేజకర్‌న్యూస్** ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతులకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం అన్ని విధాల సాయం చేస్తుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం వ్యవహసాయ శాఖ ఆద్వర్యంలో మంజూరైన పురుగు మందు పిచికారి చేసే డ్రోన్‌ను లబ్దిదారుకు అందచేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తే ప్రస్తుతం రైతుకు అండగా నిలుస్తున్నామన్నారు. వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించి ఆదాయం ఎక్కువ వచ్చేందుకు దోహపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నూతన ఒరవడికి రూ.10 లక్షల విలువ చేసే డ్రోన్‌ను కేవలం రూ. 2 లక్షలకు రాయతీపై ఇవ్వడం నిదర్శనమన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో లబద్దిదారు చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామంకు చెందిన ఆదర్శ రైతు చెరుకూరు పద్మజ, వ్యవసాయాధికారులు నాయక్, భవానీ, సచివాలయ వ్యవసాయ సిబ్బంది, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు పట్టాభిరెడ్డి, శీలం కిరణ్‌కుమార్, మట్టం శ్రావణి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు ఎంచురామయ్య, దువ్వూరు వినయ్‌కుమార్‌రెడ్డి, అబ్దుల్ రహీం, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సెక్యూరిటీ గార్డులను తొలగించి వద్దు

**- దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సెక్యూరిటీ గార్డులగా విధులు నిర్వహిస్తున్న వారిలో 50 ఏళ్లు పైగా ఉన్న వారిని సుమారు 30 మందిని తొలగిస్తూ దేవస్థానం అధికారులు తీసుకున్న నిర్ణయం సరికాదని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. సెక్యూరిటీ గార్డులను నియమకం చేసే సమయంలో నే 50 సంవత్సరంలుపై పడితే ఉద్యోగంలో ఉండరు అని చెప్పాల్సి ఉండాల్సిందని, అలా కాకుండా ఇప్పుడు అర్ధాంతరంగా వారిని ఉద్యోగాల్లో నుంచి తీసేస్తే వారు ఎలా బతకాలి అని ప్రశ్నించారు. మరోచోట పని దొరకదు కాబట్టి వారిని కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మానవతా దృక్పథంతో వ్యవహరించి సెక్యూరిటీ గార్డులను కొనసాగించి టెంపుల్ లో వివిధ ప్రాంతాల్లో వినియోగించుకోవాలని సూచించారు. హెూంగార్డులను ట్రాఫిక్ విధులు కాకుండా కంచు కడప వద్ద విధుల్లో వినియోగిస్తే భద్రత పటిష్టంగా ఉంటుందని అలాంటివి సరి చేయాలని కోరారు. అదేవిధంగా హెూంగార్డులను ఆలయ లోపల నాలుగు మాడ వీధులలో విధులను ఏర్పాటు చేస్తే ఎటువంటి తొక్కిసులాట కానీ విపత్కర పరిస్థితిని గాని ఎదుర్కొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక హెూంగార్డులను బయట ప్రాంతంలో కాకుండా ఆలయ లోపల విధులు ఏర్పాటు చేస్తే బావుంటుందని మీడియా ద్వారా అంజూరు తారక శ్రీనివాసులు తెలియజేశారు.



## పేదల పక్షాన నిలిచేది ఎర్రజెండా సిపిఐ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ముళ్ళపూడి ఎస్టీ కాలనీలో సిపిఐ మండల మహాసభ మించల శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ మహా సభలో ఆయన మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతే ధ్యేయం సిపిఐ లక్ష్యం అన్నారు 100 ఏళ్ళుగా సిపిఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు కర్షకులు పేదల పట్ల నిలిచిందన్నారు ప్రజలు పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించడంలో పూర్తిగా విఫలమైందన్నారు గవర్నర్లు ల వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికలలో ఇచ్చిన తల్లికి వందనం మహిళలకు నెలకు 1500 అన్నదాత సుఖీభవ 50 సంవత్సరాలకే పించన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. సిపిఐ తిరుపతి జిల్లా మహాసభలు ఆగస్టు 3, 4, 5 తేదీలలో సూళ్లూరుపేట పట్టణములో జరిగే సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కార్యదర్శి వైఎస్ మనీ. ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు కార్తీక్. మురళి. జనార్ధన్. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు. రాజయ్య. టీ మణి. నరసింహారావు. బత్తమ్మ. ఈశ్వరమ్మ. గోవిందయ్య. కాంతమ్మ. తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అనధికార లే ఔట్లకుక్రమబద్ధీకరించుకోవాలి

**గూడూరు, మేజర్న్యూస్** పురపాలక సంఘం పరిధిలో అనధికార లే ఔట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించనట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో 2025 జూన్ 30వ తేదికి ముందు అనుమతులు లేకుండా వేసిన లే ఔట్లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. దఖాస్తులను నేటి(26వ తేది) నుంచి 90 రోజుల వ్యవధిలో 10 శాతం అపరాద రుసుం చెల్లించి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పురపాలక సంఘంచే గుర్తించబడిన సర్వేయర్ల ద్వార స్కెచ్లు తయారు చేసుకుని నమోదు సమయంలో అపరాద రుసుములో 50 శాతం తదుపరి 50 శాతంతో 14 శాతం ఖాళీ స్థలం నగదు చెల్లించి క్రమబద్ధీకరించు కోవాలని తెలిపారు. గడువులోగ క్రమబద్ధీకరించుకోని ఎడల ఆ స్థలాల్లో ఎటువంటి నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరగదని పేర్కొన్నారు.



## పర్సీ సుసన్కి పీహెచ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని పర్సీ సుసన్ కి పీహెచ్ డి ప్రధానం చేసినట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఈమె అప్లైడ్ మాథమెటిక్స్ విభాగం డా.ఎం.శివ పర్వతి పర్యవేక్షణలో జిన్ గ్రాఫ్ కొన్ని డామినేషన్ పరామితులపై ఒక అధ్యయనం అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకుగాను పర్సీ సుసన్ కు పీహెచ్డీ అందజేసినట్లు వెల్లడించారు.

## గ్రామ కమిటీలు కీలకంగా పని చేయాలి

**రొంపిచెర్ల మేజర్న్యూస్:** గ్రామ కమిటీలు కీలకంగా పని చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటుమల్లెల గ్రామపంచాయతీ, మోటుమల్లెల పాలెం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ కమిటీలు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించడం పై ప్రజలకు తెలియజేయాలన్నారు. బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రజలు మోసం చేసిన కుటుంబ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా తయారు చేయాలన్నారు. రాబోవు రోజులలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు పెద్ద పీఠ వేస్తామని తెలిపారు. దీనిని కార్యకర్తలు దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్ ఆర్సీపీ నాయకులు చెంచు రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శ్రీనాథ నాయుడు, ముని కృష్ణారెడ్డి, విశ్వనాథ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకట నాగులు పాల్గొన్నారు.



## బలవంతుపు ఫీజులు వసూళ్లు ఆపాలి : పీడీఎస్ఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేయడం దారుణమని, తక్షణం ఆపాలని పీడీఎస్ఓ జిల్లా కార్యాదర్శి ఆర్ ఆష డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విద్యార్థులతో కలసి ఆమె వీసీ అప్పారావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కట్టే ఫీజులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం, మీరు ఫీజు చెల్లించకపోతే జీతాలు ఎలా చెల్లించగలమని వర్సిటీ అధికారులు విద్యార్థులను వేధించడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం ఫీజురీయింబర్స్మెంట్ సగం మంది విద్యార్థులకు సైతం చెల్లించకపోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజులను విద్యార్థుల చేత కట్టించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. మెస్ బిల్లు, పరీక్ష ఫీజులు సత్రెం చెల్లించలేని స్థితిలో ఉన్న పేద, బడుగుబలహీన వర్గాల విద్యార్థులపై అధికారులు జులుం విప్పుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఫీజు కట్టకుంటే హాల్ టికెట్లు, ధృవపత్రాలు అందించలేమని అధికారులు విద్యార్థులను వేధించడం సబబు కాదన్నారు. తక్షణం వేదింపులను ఆపాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలసి వర్సిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ నాయకులు స్రవంతి, బాలాజీ, గాడి లింగం, శంకర్, ప్రసాద్, శ్రావణి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలి : పరిశోధక విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఎస్వీయూలో పీహెచ్ సబ్మిషన్ ఫీజు రూ.9,339 నుంచి ఏకంగా రూ.15వేలకు పెంచడం దారుణమని, పెంచిన ఫీజును తక్షణం తగ్గించాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వీసీ అప్పారావును కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ గత మూడు నెలల ముందు పీహెచ్డీ సబ్మిషన్ ఫీజుని 66 శాతం పెంచారని, ఫీజు పెంచిన విషయం పరిశోధక విద్యార్థులకు తెలియచేయకుండా గొప్యంగా ఉంచడం వెనుక అంతర్యమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం 10 శాతం కాలేజీ టర్మ్ ఫీజలు పెంచడం వలన ఎటువంటి ఫెల్లోషిప్ అందని పేద విద్యార్థులు ఎలా కడతారని వాపోయారు. రూసా ద్వారా ప్రతినెల రూ. 5వేలు ఫెల్లోషిప్ అందిస్తామన్న ప్రతిపాదన అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రస్తుతం అందుతున్న ఫెల్లోషిప్ కూడా పబ్లికేషన్లకే సరిపోతుందని, కాలేజీ ఫీజులు, సబ్మిషన్ ఫీజులు ప్రతి సంవత్సరం పెరుగుతుండటం వలన పీహెచ్ఎ పూర్తిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ విషయంపై వీసీ స్పందిస్తూ యూనివర్సిటీ రీసెర్చ్ కమిటీ సమావేశంలో పీహెచీ సబ్మిషన్ ఫీజు తగ్గించేవిదంగా కృషి చేస్తానని, వైవాల కోసం డబ్బు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు శ్రీనివాస్, సాయి, శ్రీ కాంత్, మనోజ్, శివ, కృష్ణ, సత్య నారాయణ, దుర్గారావు, బాలయోగి, సతీష్, ప్రవీణ్, స్వాతి, కొమరేషన్, సంతోష్, వీరాంజినేయులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజ్ పున ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కిట్ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు విద్యాభివృద్ధి లక్ష్యంతో స్కిట్ కళాశాల పున ప్రారంభం పొందే దిశగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టబడ్డాయి. శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి ఎన్నికలు హామీని నెరవేర్చుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో స్కిట్ కళాశాల మళ్ళీ పున ప్రారంభించబడింది. ఫలితంగా జేఎన్టీయూ అనంతపురలో స్కిట్ ఇంజనీరింగ్ కాలేజీ విలీనం కోసం అధికారిక ఉత్తర్వులు వెలుపడ్డాయి. రెండవ విడత ఎంసెట్ కౌన్సిలింగ్ లో స్కిట్ కళాశాల లిస్ట్ అయింది. స్కిట్ ఇంజనీరింగ్ కాలేజ్ 1997 సంవత్సరంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రికగా స్థాపించబడింది. అది పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించడంలో కీలక పాత్ర వహించింది. 2020-21 విద్యా సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నూతన ప్రవేశాలు నిలిపి వేయబడ్డాయి. నేడు కూటమి ప్రభుత్వ సహకారం, మంత్రి నారా లోకేష్ నిబద్ధత, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పట్టుదలతో తిరిగి ప్రారంభించారు, శ్రీకాళహస్తీశ్వర స్వామి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో సి ఎస్ ఈ, ఈసీఈ, ఈఈఈ, సివిల్ మెకానికల్ ఇంజనీరింగ్ జూనియర్ ఇంజనీరింగ్ కోర్సులు ఈ సంవత్సరం ప్రారంభించ బడనున్నాయి.



## ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన బొజ్జల బృందమ్మ

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్న బొజ్జల బృందమ్మ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు.



## గోశాల సంరక్షణకు విరాళం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న గోశాల సంరక్షణ పథకానికి చౌడేపల్లి కి చెందిన పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ రూ.10,116లు అందించారు. కొండపైన ఆలయ ఈవో ఉపకమిషనర్ ఏకాంబరంకు ఆయన నగదును ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు.



## ప్రజా దాహార్తిని తీర్చిన టిడిపి నాయకులు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని బిల్లేరు క్రాస్ వద్ద ప్రజలకు ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి మండల టిడిపి అధ్యక్షులు గువ్వల రమేష్‌రెడ్డి సహకారంతో తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్స రాలుగా ప్రజలకు ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించలేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక నాయకులు త్రాగునీటి ట్యాంకు కొళాయిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ మరమ్మతులు చేసి సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మని రాజు, సింగిల్ విండో సభ్యులు సుబ్బరాజు, కొండయ్య గారి పల్లి పార్టీ అధ్యక్షులు ఖాదర్ భాష, చింతమాకులపల్లి పార్టీ అధ్యక్షులు ఎస్ షావలి, షాజహాన్ భాష తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి

### విజయం విద్యా సంస్థల అధినేత తేజో మూర్తి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానము, హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సౌజన్యంతో అభినయ ఆర్ట్స్ వారు జాతీయ స్థాయి పద్య నాటకములు, సాంఘిక నాటికలు, శాస్త్రీయ జానపద బృంద నృత్య పోటీలు తిరుపతిలో నిర్వహించారు. ఈ పోటీలు జులై 20 నుండి 27వ తేదీ వరకు జరిగాయి. ఇందులో భాగంగా జులై 26, 2025 శనివారం జరిగిన పోటీల్లో విజయం సీబీఎస్ఈ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పీసీఎం చదువుతున్నటువంటి ఎ.జయశ్రీ, ఆర్.తులసి, ఎ.యోషిని ప్రియ, సీబీఎస్ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం.ద్రితి నృత్య పోటీల్లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. విజయం విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎం. తేజోమూర్తి మాట్లాడుతూ మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించా లని, ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని ప్రోత్సహించారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శైలజమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అఖిలరమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు బహుమతులు సాధించినటువంటి విద్యార్థులను అభినందించారు.





## ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అవసరం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం అవసరమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానిక పరిపాలన భవనంలోని ఎంపీడీవో తహసిల్దార్ ఆఫీసులను సందర్శించి ఆయా అధికారులతో ప్రజా సమస్యలపై చర్చించారు. మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. రెవెన్యూ ఎన్ఆర్ఈజీఎస్ పక్కా గృహాలు వంటి వాటిపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతమ్మ ఎంపీడీవో లీలా మాధవి తెలుగుదేశం పార్టీ నాయ కులు పూల చంద్రమౌళి, సుధాకర్ రెడ్డి, బోయ కొండ సుబ్బు, హమీద్ ఖాన్, సుబ్రహ్మణ్యం, రమణ, నాగరాజు రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, చిన్న రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగిరి పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించండి

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దేవర మనోహర్ వినతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పకృతి వనరులకు పుట్టినిల్లు. అలాగే తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారిమెట్టు, తిరుచానూరు, శ్రీనివాసమంగాపురం, రాయలచెరువు, శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి చారిత్రాత్మక కోట వంటి పర్యాటక ప్రాంతాలు పుష్కలంగా ఉన్నాయని చంద్రగిరి జనసేనపార్టీ ఇన్చార్జ్ దేవరమనోహర్ అన్నారు. తిరుపతి పర్యటనలో ఉన్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దేశవిదేశాల నుంచి లక్షల మంది భక్తులు తిరుమలలో వెలసిన ఉన్న వైకుంఠనాథుని దివ్యదర్శనం కోసం వస్తుంటారు. తిరుపతికి ఆనుకుని ఉన్న చంద్రగిరి నియోజక వర్గంలో సరైన వసతులు లేక పర్యాటక ప్రాంతాల సందర్శన చేసు కోలేక భక్తులు వెనుదిరుగుతున్నారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం దర్శించుకుని అక్కడి నుంచి రాయలచెరువు సందర్శించుకునే వెసులుబాటు కల్పించాలి. అక్కడి నుంచి శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి కోట, తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారి మెట్టు, శ్రీనివాసమంగాపురంలోని కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేయవచ్చు. మొత్తం టూర్ కు సంబంధించి ప్యాకేజీతో ట్రావెల్ ట్రిప్‌లు ఏర్పాటు చేస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తలకోన ప్రాంతాన్ని పర్యాట కంగా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రభుత్వానికి ఆర్థికం గా దోహదపడుతుం ది. రాయలచెరువు, కళ్యాణి డ్యాంలలో బోటింగ్ ఏర్పాటుతో కూడా పర్యాటకులను విశేషంగా ఆకట్టు కుంటాయని దేవర మనోహర్ పేర్కొన్నారు. పై అంశాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మంత్రి కందుల దుర్గేష్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పై అంశాలను పరిగణనలోకి తీసుకుని పర్యాటక అభివృద్ధికి సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.



## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుకే సాధ్యం : నాగరాజ నాయుడు

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు ఏర్పేడు మండలం ఎం.డి పుత్తూరు గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. గడిచిన ఏడాది కాలంలో తెలుగు దేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి, రాష్ట్ర అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని గ్రామ ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, ధనంజ యులు నాయుడు, పున్నారావు, మోహన్ నాయుడు, బాబు నాయుడు, రవినాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, బొడుగు మునిరాజా యాదవ్, మునెయ్య, గుణయాదవ్, రాచటి సుబ్రహ్మణ్యం, భూపతి నాయుడు, కె.దొరస్వామి, రమేష్ యాదవ్, రవిరెడ్డి, మోహన్‌లాలు, సి.మునిరత్నం, వెంకటసుబ్బయ్య, వై.దొరస్వామి, ఎస్.గోపాల్, రాజశేఖర్, రామిరెడ్డి, ఎ.దశరదా, మునస్వామి, లీలప్రసాద్, సుధాకర్, సి. వెంకటయ్య, వీరరాఘవులు, పురుషోత్తం, శ్రీధర్, బాలకృష్ణ, జయప్రకాశ్ నారాయణ, సత్యం, సి.అంకయ్య, హరి సుధాకర్ నాయుడు, మనోహర్ నాయుడు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎం.డి పుత్తూరు పంచాయతి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు

### టీటీడీ జేఈఓ వి.వీరబ్రహ్మం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 8న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్టు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని ఆస్థాన మండపం లో సోమవారం జేఈఓ వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జేఈఓ మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి కుంకుమ, గాజులు, ప్రసాదాలు పంపిణీ చేయా లని అధికారులకు సూచించారు. ఆగస్టు 8వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థాన మండ పంలో వరలక్ష్మీవ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించనున్న ట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారు నాలుగు మాడవీధులలో ఊరేగి భక్తులకు దర్శనమివ్వను న్నట్లు చెప్పారు. వరలక్ష్మీ వ్రతంలో భక్తులు(ఇద్దరు) రూ.1000 చెల్లించి పాల్గొనవచ్చున్నారు. ఈ కారణంగా అభిషేకం, అభిషేకా నంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, ఊంజల్ సేవలను టీటీడీ రద్దు చేసినట్లు తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండడంతో మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని జేఈఓ అధికారులకు సూచిం చారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేయాలని, భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు పంపిణీ చేసేందుకు కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, గాజులు సిద్ధంగా ఉంచు కోవాలన్నారు. ఆకట్టుకునేలా భజన బృందాలను ఏర్పాటు చేయాల న్నారు. అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, ఇతర ప్రాంతాల్లో మరింత ఆకర్షణీయంగా, ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపా లంకరణ చేపట్టాలని సూచించారు. స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని ఆలయపరిసర రహదారులు, సమీప ప్రాంతా లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, సెక్యూరిటీ సమస్యలు తలెత్తకుండా పోలీసులతో సమన్వయం చేసు కోవాలని సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు వీలుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్థానమండపంలో భక్తుల కు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు, ఆలయ పరిసరాలలో పెండాల్స్, సూచిక బోర్డులు, ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అవస రమైన శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డుల ను సమకూర్చుకోవాలన్నారు. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

**పురాణ ప్రాశస్త్యం...** పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, అచరించవలసిన విధానాన్ని తెలియచేసినట్లు స్కంద, భవిష్యోత్తర పురాణాల ద్వారా తెలుస్తుంది. కావున సాక్షత్తు శ్రీ మహాలక్ష్మీ అవతరించిన దివ్యస్థలం తిరుచానూరు. శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ఆనవాయితీ. శ్రవణ మాసంలో ఈ వ్రతం చేసిన మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబసౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు శ్రీనివాస చార్యులు, బాబు స్వామి, మణికంఠ స్వామి, ఆలయ డెప్యూటీ ఈఓ పి.హరింద్రనాథ్, ఎస్.ఈ (ఎలక్ట్రికల్) వేంకటేశ్వర్లు, అన్నదానం డిప్యూటీ ఈవో సెల్వం, విజీవో సురేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టడానికి పటిష్ట చర్యలను చేపట్టండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో మలేరియా డెంగు వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని కట్టడికి వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.సోమవారం జిల్లాలో కీటక జనిత వ్యాధుల నిర్మూలనపై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈవో, ఆరోగ్యశాఖ, సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు అధికారికంగా కొన్ని డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగిందని, ఈ సంఖ్య మరింత పెరిగే ఆకాశం ఉందని, ఎంపీడీవోలు, కమిషనర్లు వ్యాధి కట్టడికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే అమలు చేయాలని, ఇందులో భాగంగా మురుగు నీరు తొలగించడం, తాగు నీటి ట్యాంకు లను శుభ్రపరచడం, క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడం తో పాటు, జనావాసాలు అధికంగా ఉన్న ప్రదేశాలు, వ్యాధులు ప్రబలే ప్రదేశాలలో వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రిలో చేరే వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించి వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలన్నారు. గ్రామాలలో ఏ ఎన్ ఎం లు, ఆశాలు, ఎస్ హెచ్ జీ కు, పంచాయతీ సెక్రెటరీ లతో ఒక కమిటీ ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన చర్యలు చేపట్టాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సంక్షేమ హాస్టల్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యాధుల నిర్మూలన కు చేపట్టిన చర్యలను నివేదిక రూపం లో సమర్పించాలన్నారు. మేజర్ పంచాయతీ లలో, కనెక్టింగ్ రోడ్ ల వద్ద చెత్త నిల్వలను గమనించి, ప్రజాప్రతినిధుల సహాయం తో చెత్తను తొలగించాలని ఎం పి డి ఓ లను ఆదేశించారు. త్రాగునీటి ట్యాంక్ లను క్లోరినేషన్ చేసి శుద్ధి చేయాలని, డ్రైనేజ్ ల వద్ద పూడికలు తీయాలను, మురుగునీటి నిల్వలను తొలగించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన జరగకుండా చూడాలని ఆదేశించారు. వ్యాధులు అధికంగా ప్రబలే ప్రాంతాలను గుర్తించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గత రెండు నెలల్లో నమోదైన డెంగ్యూ కేసు ల వివరాలను సమర్పించాలని డి సి హెచ్ ఎస్ ను ఆదేశించారు.చివరగా ఈనెల జాతీయ డెంగ్యూ నివారణ మాసం సందర్భంగా కలెక్టర్ గారు గోడపత్రికలను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారి శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా పరిషత్ శాఖ అధికారి, నీటిపారుదల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంపీడీవోలు, వి కోట ఎం.ఆర్.ఓ లు మరియు వివిధ సమన్వయ శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్వీ వైద్య కళాశాల వైద్యుడు హార్ట్ ఎటాక్ తో మృతి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎస్ వి వైద్య కళాశాల,రుయా ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ విభాగము నందు ప్రొఫెసర్ డాక్టర్ ఎం నరేంద్ర (55) సోమవారం విధులు నిర్వర్తిస్తున్నప్పుడు వార్డు లో రోగులను చూడడానికి వెళుతున్న సమయంలో నడుచుకుంటూ వెళుతుండగా హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు, వెంటనే రుయా ఎమర్జెన్సీ వార్డుకు తీసుకొని వెళ్లి అన్ని ప్రయత్నాలు చేశారు, మెరుగైన వైద్యం కొరకు సిమ్స్ హాస్పిటల్ కు తీసుకుని వెళుతున్న సమయంలో చనిపోయారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం చెందిన డాక్టర్ యమ్.నరేంద్ర, మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ ఉన్నారు ఇటీవలె నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి తిరుపతి రుయా ఆసుపత్రికి బదిలీపై వచ్చారు.

**ఆయన మృతి పట్ల వైద్యులు, వైద్య విద్యార్థులు సంతాపం**

వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది ఆరోగ్యం పట్ల, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం గురించి, అన్ని విధాల పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మృతి పట్ల వైద్యులు, వైద్య విద్యార్థులు సంతాపం తెలిపారు.



# సిర్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ..

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** కోటాల మోడల్ ప్రైమరీ పాఠశాల నందు ఏకం యూఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో, సోసియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో, 80 మంది పిల్లలకి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సింగు సుధా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా కష్టపడి కాకుండా, ఇష్టపడే చదవాలని ,అలాగే ఏకం యు.ఎస్.ఎ వారు ఎక్కడో మారుమూలన ఉన్న పేద విద్యార్థులకు గుర్తించి, వారికి సిర్డ్స్ సంస్థ ద్వారా నోట్ బుక్స్ అందజేయడం చాలా అభినంద నీయం అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు కోదండపాణి మాట్లాడుతూ ఏకం యూఎస్ఏ వారు సిర్డ్స్ సంస్థ ద్వారా నోట్ బుక్స్ పంపిణీ చేయడం చాలా అభినందనీయమని, ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్న స్థాయికి వచ్చాక ,తమ సొంత గ్రామానికి సొంత పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమ శేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏకం సంస్థ ద్వారా వెయ్యి మందికి పైగా విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తామని, అందులో భాగంగా ఈరోజు కోటాల గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాల నందు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటాల గ్రామపంచాయతీ టీడీపీ గ్రామ అధ్యక్షులు విష్ణు, వార్డ్ మెంబర్ మల్లికమ్మ ఉపాధ్యాయులు రాజేంద్ర, వెంకట్ నాగులు, లక్ష్మీనారాయణ, సరస్వతమ్మ, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పనులకు సంబంధిత ప్రదేశాలలో భూ సేకరణ, రోడ్లు పనులను పూర్తి చేసి అందుబాటులోకి వచ్చే విధంగా అలస్యం వహించకుండా త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందిని, అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, నిక్ సి ఈ ఓ జి. నాగభూషణం సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# పి4 సర్వేలో బంగారు కుటుంబాల ఎంపిక పారదర్శకంగా చేపట్టండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వే ను బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వేగవంతం నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శిల ఎంపిక పై సోమవారం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పి4 సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎంపిక చేసిన వారిని, తొలగించిన వారి వివరాలను రికార్డు చేయాలని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో ఎక్కడా అవకతవకలకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బంగారు కుటుంబాలకు సాయం అందించే మార్గదర్శకులను కూడా ఎంపిక చేయాలని అన్నారు. అలాగే నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చేపట్టాలని పారిశుధ్య విభాగ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అలాగే నగరంలో వివిధ రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ తమ తమ పరిధిలో పన్నుల వసూళ్ళ వేగంగా ఆచేపట్టాలని అన్నారు. ముఖ్యంగా ఖాళీ స్థలాలకు పన్నులు వేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సమన్వయం చేసుకుని పనిచేసి నగర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మార్గదర్శకులైన అమర రాజా సంస్థ, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్, తిరుపతి మొబైల్స్ అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్టర్లు, చిలీస్ గ్రూప్ ఆఫ్ హోటల్ ప్రతినిధులు, నర్సింగ్ హోమ్ అసోసియేషన్ మెంబెర్స్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, తిరుపతి ఇంజనీరింగ్ అండ్ ప్లానర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మార్గదర్శకులు పాల్గొన్నారు.

# కుప్పంలో సుపరి పాలనలో తొలి అడుగు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ 22వ వార్డు 165 బూత్ లో టీడీపీ బోర్డు మెంబర్ వైద్యం శాంతా రాం, కౌన్సిలర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు తెలిపారు.ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం టీటీడీ బోర్డ్ మెంబర్ వైద్యం శాంతారాం , క్లస్టర్ ఇంచార్జ్ కౌన్సిలర్ సోమశేఖర్, గారు 22 వ వార్డ్ కౌన్సిలర్ సురేష్,బూత్



ఇంచార్జ్ కందస్వామి, గిరి ,యూనిట్ ఇంచార్జ్ నాగార్జున , గంగమ్మ గుడి డైరెక్టర్ శారదమ్మ ,శరవణ ,రాధా మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** బడి మధ్యలోనే మానేసిన విద్యార్థుల కోసం ప్రభుత్వం ఓపెన్ స్కూల్స్ ను మంజూరు చేసిందని సీఎంఓ మధు అన్నారు. ఆయన సోమవారం రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను ప్రారంభించారు. పాఠశాలలో సెలవు రోజు ఆదివారం పాఠశాలలకు వచ్చి చదువుకుని ఓపెన్ స్కూల్ ద్వారా పది, ఇంటర్మీడియట్ చదువుకోవచ్చన్నారు. వీరికి ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటామని తెలిపారు. ఓపెన్ స్కూల్ చదువుకొన్న వారు కూడా ప్రభుత్వ ఉద్యోగాలను పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని బడి మానేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మీ, రెడ్డి రమేష్, సుజాత, మహ్మదలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చల్లా బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేయాలి

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** పుంగనూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డిపై ఫేస్‌బుక్‌లో అనుచిత వాక్యాలతో పోస్ట్ పెట్టిన వారిపై చర్యలు కోరుతూ చౌడేపల్లి పోలీస్ స్టేషన్లో సింగిల్ విండో చైర్మన్ పగడాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ చౌడేపల్లి యువ నాయకులు కార్తీక్ మురళీధర్, సాగర్, రాజారెడ్డి, చంద్రబాబు, నరేష్‌లతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసభ్యకర పదజాలంతో పోస్ట్ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.



## పి 4 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం నందు కిరాణా దుకాణాలు, మర్చంట్ అసోసియేషన్ సభ్యులతో పురపాలక కమిషనర్ రమణారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను బిపిఎల్ కుటుంబాలు ఉన్నత కుటుంబాలు, బంగారు కుటుంబాల ఉన్నతి కి మార్గదర్శి కుటుంబాలు ప్రతి ఇంటి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి పి 4తో సాధ్యమవుతుందని తెలిపారు. మెడికల్ అసోసియేషన్ సభ్యులు కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవడంపై ఆసక్తి చూపినారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందమున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలలో ఉన్నదని దానికి అందరూ సహకరించాలని కోరారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి పురపాలక కార్మికులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, టి పి ఎస్ ఇందిరా, మెప్మా సీ.ఎం. ఎం. బాబా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపన అప్ లైన్ పట్టాలపై సోమవారం రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు, స్థానిక రైల్వే సిబ్బంది కథనం మేరకు,సోమవారం సాయంత్రం వచ్చు షాలిమార్ నుంచి చెన్నై వెళున్న కోరమండల్ ఎక్స్ప్రెస్ నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారి రైలు భోగిల కింద పడిపోవడంతో గుర్తుపట్టలేని విధంగా నుజ్జు నుజ్జుగా అయి అక్కడకు అక్కడే మృతి చెందాడు,దీనిని గుర్తించిన స్థానిక రైల్వే గ్యాంగ్ సిబ్బంది,సూళ్లూరుపేట జిఆర్పి పోలీసులకు సమాచారం అందించారు,జి ఆర్ పి పోలీసులు సమాచారం అందికున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు,జి ఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలిపారు.

## పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఏకం యూఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో సోసియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం కొటాల మోడల్ ప్రైమరీ పాఠశాలలో పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సింగు సుధా హాజరై 80మంది పిల్లలకు బుక్స్ అందజేశారు. ప్రతి విద్యార్థి విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులను గుర్తించి ఏకం వారు నోట్‌బుక్స్ వితరణ చేయడం అభినందనీయమన్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదండపాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్న స్థాయికి వచ్చాక తమ సొంత గ్రామానికి సొంత పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సిర్డ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమ శేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏకం సంస్థ ద్వారా వెయ్యి మందికి పైగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని, అందులో భాగంగా నేడు కొటాల గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటాల గ్రామపంచాయతీ టీడీపీ గ్రామ అధ్యక్షులు విష్ణు, వార్డ్ మెంబర్ మల్లికమ్మ ఉపాధ్యాయులు రాజేంద్ర, వెంకట్ నాగులు, లక్ష్మీనారాయణ, సరస్వతమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యా ప్రదాతలు బొజ్జల కుటుంబం -డా.యం.ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద్ర వేసి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొంది, గడచిన ఏడు దశాబ్దాలుగా ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తున్న బొజ్జల కుటుంబం అసలైన విద్యా ప్రదాతలు అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 18 వ వార్డు, 50వ బూత్ పరిధిలో గల పి.వి.రోడ్డులో ప్రజలను కలిసి ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా కాలంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గడచిన వైసిపి ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి స్కిట్ కళాశాలను మూతపడేలా చేసి, నియోజకవర్గం పరిధిలో ఉన్న అనేక వసతి గృహాలను, పాఠశాలలను, కళాశాలలను కనీసం మరమ్మత్తులు చేయకుండా శిధిలావస్థకు చేర్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యునిగా ఎన్నికైన వెంటనే స్కిట్ కళాశాలను పునః ప్రారంభించి, తరగతులు నిర్వహించేలా చేసిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించారని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుధీర్ రెడ్డి పట్టుబట్టి విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ సహకారంతో స్కిట్ కళాశాలను తెరిపించి, జేఎన్టీయూతో అనుసంధానం చేయించి స్కిట్ కళాశాలకు పునర్జీవనం చేశారని హర్షం వ్యక్తం చేశారు. గడచిన ఏడు దశాబ్దాలుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలు సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న బొజ్జల కుటుంబం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచి పోయేలా సేవలందించారని కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిసరాలలో ఉన్న వేలాది మంది విద్యార్ధినీ, విద్యార్థులకు అత్యుత్తమమైన సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావాలని మాజీ మంత్రి, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. పట్టణంలో నర్సింగ్ కళాశాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జాతీయ విద్యా సంస్థలు ఐఐటి, ఐషర్‌లు ఏర్పాటు చేసేందుకు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేసిన అనిర్వచనీయమైన కృషిని ప్రజలు ఎప్పటికీ మరచిపోరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియసంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజాయాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, సంజాకుల మురళీకృష్ణ, కుమార్, భగత్, తుపాకుల ప్రసాద్, మురళీ నాయుడు, బీమాల భాస్కర్, కృష్ణమూర్తి, మణి, హర్ష తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్గమయ శిక్షణా తరగతులు ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని టీటీడీ పాఠశాలల్లో ఈనెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న సద్గమయ శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. సోమవారం ఎస్ఎస్ హైస్కూల్లో ప్రారంభమైన కార్యక్రమానికి హెచ్డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, డీఈఓ వెంకట సునీల్, టీటీడీ అధికారులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ఆరంభించారు. వారు మట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏడు పాఠశాలల్లో విద్యార్థులకు భక్తి భావం, భగవద్గీత పరిచయం, మానవీయ కోణం, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, క్విజ్, సింహావలోకనం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, వాస్తవ ప్రపంచాన్ని అధ్యయనం చేయడం, వ్యక్తిగత పురోగతి, సమాజంలో భాగస్వామ్యం, నైపుణ్యాలు, సంస్కృతి సాంప్రదాయాలు తదితర అంశాలపై విశ్లేషనాత్మకంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు సంబంధిత అంశాలపై పుస్తక ప్రసాదాన్ని అందించనున్నట్లు చెప్పారు. సద్గమయ శిక్షణ కార్యక్రమం తిరుపతిలోని ఎస్ఎస్ హైస్కూల్, ఎస్వీ ఓరియంటల్ హైస్కూల్, ఎస్వీ హైస్కూల్, ఎస్కేఆర్ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, ఎస్వీ బాలికల పాఠశాల, తాటితోపులోని ఎస్కేఎస్ హైస్కూల్, తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ లలో ప్రారంభమైంది. 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పి-4 పథకంతో ఆర్థిక అభివృద్ధి సాధ్యం

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పి 4 పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు స్వచ్ఛందంగా అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు, గ్రామాల అభివృద్ధిలో తోడ్పడే అవకాశాన్ని కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలో పి- 4 కార్యక్రమంకు సంబంధించి స్థానిక సచివాలయంలో పీ4 పథకం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయి, సమాజంలో సమానత్వం నెలకుంటుంది. ప్రతి ఒక్కరూ వెల్తీ, హెల్దీ, హ్యాపీ చిత్తూరు పౌరులుగా జీవించగలుగుతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించి సహాయం చేయాలన్నారు. సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేసి, ఈ పథకం పూర్తిగా వాలంటరీ, అంటే స్వచ్ఛందమే, ఎవరూ ఎవరినీ బలవంతంగా ఇందులో చేర్చడం లేదని తెలిపారు. మార్గదర్శకులు కూడా వారిని దత్తత తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వారిని స్వచ్ఛందంగా ఈ పథకంలో భాగం కావాలని తెలిపారు. అలాగే పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వాధికారులు కూడా దీన్ని వాలంటరీ ప్రోగ్రామ్‌గా మాత్రమే చూడాలని ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ డిఈఓ, ఎంపీడీవోలు తాసిల్దారులు, అధికారులు పాల్గొన్నారు.

